
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## జూన్ 12న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ




మంగళగిరి,మే 14 (వార్తాప్రభ) : ప్రతి నెలా అమలు చేసే పథకాల వివరాలతో ఏడాది సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయాలని టీడీపీపొలిట్బ్యూరో నిర్ణయించింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా జూన్ 12న తల్లికి వందనం (పిల్లలందరికీ రూ.15వేలు), అన్నదాత సుఖీభవ (మూడు విడతల్లో రూ.20వేలు) పథకాలను ప్రభుత్వం ప్రారంభించనుంది. అదే రోజున లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు కొత్త పింఛన్లు ఇవ్వనుంది.


సంపుటి : 24 | సంచిక : 72 | ది.15-5-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా పశుసంవర్ధక శాఖదే

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- నేడు కోడిగుడ్ల ఉత్పత్తిలో మొదటి, మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో ఉన్నాం
- పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుంది
- గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం
- పశుసంవర్ధక శాఖలో టెక్నాలజీతో మెరుగైన ఫలితాలు
- నేనెప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. కొత్త విషయాలు నేర్చుకుంటా
- రాబోయే రోజులన్నీ టెక్నాలజీవే...సమర్థత పెంపునకు టెక్నాలజీ అనుసరించాలి
- కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు
- విజయవాడలో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ AI 2.0 కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న సీఎం






విజయవాడ, మే 14 (వార్తాప్రభ) : పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హోటల్ మురళీ ఫార్చ్యూన్‌లో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ AI 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో GFST (గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వృత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు.

**అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న ఏపీ..** భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శుభ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014-15లో GSDP రూ.43,127 కోట్లు ఉండగా....2018-2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం. 2014-19 మధ్య CAGR 21 శాతం ఉండగా%ొ%2019-24 మధ్య ఈ వృద్ధి 11 శాతానికి తగ్గింది. 2024%-%25లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్ర GSDPలో ఇది 11.23 శాతం. 2025%-%26 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం.

**పాడి రంగంతో పేదల జీవితాల్లో మార్పు..** లైవ్ స్టాక్‌పైన 42 లక్షల కుటుంబాలు అధారపడి జీవిస్తున్నాయని, పాడి పరిశ్రమ ద్వారా పేదల బతుకుల్లో మార్పు వస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో రైతుల ఆదాయాలు రెట్టింపు అయ్యాయి. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వాలు సమర్థవంతంగా పని చేయలేదు. మా ప్రభుత్వంలో పాడి పరిశ్రమలో 22 శాతం సీఏజీఆర్ సాధించాం. జీఎస్టీలో రూ.లక్షా 69 వేల కోట్ల రూపాయలే లైవ్ స్టాక్ విభాగం నుండి వస్తోంది. 18 లక్షల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగైతే రూ.లక్షా 55 వేల కోట్ల ఆదాయం వస్తుంది. అదే 50 లక్షల హెక్టార్లలో పండే వ్యవసాయ పంటల కారణంగా రూ.55 వేల కోట్లు వస్తోంది. అందుకే అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. 18 లక్షల హెక్టార్లను 36 లక్షల హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**వ్యవసాయ రంగంలో మనమే టాప్..** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతోపాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళ్లుతున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.

**పాడి, పౌల్ట్రీ పరిశ్రమలను లాభాల బాట పట్టిస్తాం..** పాడి, పౌల్ట్రీ పరిశ్రమలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంది. ఈ రెండు రంగాలను లాభాల బాట పట్టిస్తాం. గ్రామస్థాయిలో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్, హౌస్ టాక్స్ రద్దు చేస్తాం. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఆన్ లైన్ లో పెడతాం. అలాగే రాష్ట్రంలో మొబైల్ అంబులెన్స్ లు ఎన్ని ఉన్నాయి, ఇంకెన్ని అవసరమో అధ్యయం చేస్తాం. నరేగా ఇంటిగ్రేట్ చేస్తున్నాం. అవసరమైతే వాటిని డ్వాక్రాకు అప్పగిస్తాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడి దానిపై కార్యాచరణ రూపొందిస్తాం. ప్రతి రైతుకు నరేగా ద్వారా వాటర్ సప్లయ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. బీసీల్లో కులవృత్తుల వారిని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. యాదవ, కురబలతో పాటు అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం. డెయిరీకి మైక్రో ఇరిగేషన్ వర్తింపచేస్తాం. మైక్రో ఇరిగేషన్‌లో 2.50 లక్షల ఎకరాలకు ఈ ఏడాది ప్రాధాన్యత ఇచ్చాం. సోలార్ పవర్ వెయ్యి యూనిట్ల వరకు పర్మిషన్ ఇస్తాం. మహిళలు తేలిగ్గా

- 8లో

# ఆపరేషన్ కగార్ కొనసాగుతుంది : అమిత్ షా



న్యూఢిల్లీ, మే 14 (వార్తాప్రభ) : ఆపరేషన్ కగార్ ఆపేది లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం కీలక ప్రకటన జారీ చేశారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషన్ కగార్ కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇటీవల కర్రెగుట్టల సెర్చ్ ఆపరేషన్ లో మొత్తం 31 మంది మావోయిస్టులను హతమార్చినట్లు పేర్కొన్నారు. 2024 జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్.. మార్చి 31, 2026 నాటికి దేశాన్ని నక్సలైట్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో నడుస్తోందని వెల్లడించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా.. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, గడ్చిరోలి (మహారాష్ట్ర), వెస్ట్ సింఘ్భూమ్ (ఝార్ఖండ్) ప్రాంతాల్లో లక్ష మంది సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, రాష్ట్ర పోలీసులతో కూడిన బలగాలు డ్రోన్లు, శాటిలైట్ ఇమేజరీ, ఏఐ సాంకేతికతలతో మావోయిస్టులను ఏరి పారేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఆపరేషన్ లో 450 మంది వరకు మావోయిస్టులు హతం కాగా.. 7,500 మంది లొంగిపోయినట్టు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మే 10, 2025న కర్రెగుట్టలో తాత్కాలికంగా ఈ ఆపరేషన్ కు బ్రేక్ పడినప్పటికీ, ఇకపై కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఈ ఆపరేషన్ ఆదివాసీల భూములను కార్పొరేట్‌లకు అప్పగించే ఉద్దేశంతో జరుగుతోందని విమర్శలు వస్తున్నప్పటికీ.. ఇది జాతీయ భద్రత, అభివృద్ధికి కీలకమని అమిత్ షా పేర్కొన్నారు.

# గోవిందప్ప బాలాజీకి ఈనెల 20 వరకు రిమాండ్

విజయవాడ,మే 14 (వార్తాప్రభ) : ఏపీ మద్యం కేసలో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20వరకు రిమాండ్ విధించింది. దీంతో గోవిందప్పను అధికారులు విజయవాడ జైలుకు తరలించారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.వేల కోట్ల ముడుపుల సొత్తును డొల్ల కంపెనీలకు మళ్లించి 'అంతిమ లబ్ధిదారు'కు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని సిట్ అరెస్టు చేసింది. ఈ కేసులో 33వ నిందితుడి (ఏ33)గా ఉన్న ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలన్నీ చూస్తుంటారు. నెల రోజులుగా పరారీలో ఉన్న గోవిందప్ప బాలాజీ కోసం మూడు రాష్ట్రాల్లో గాలించిన సిట్ బృందాలు.. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని చామరాజనగర జిల్లా బీఆర్‌హిల్స్ అటవీ ప్రాంతంలో ఉన్నారని గుర్తించి అక్కడే మాటు వేశాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఎరకనగడ్డె కాలనీలోని ఓ వెల్‌నెస్ సెంటర్ బయట ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి.

# సులభతరంగా అనుమతుల ప్రక్రియ

- దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి తెర
- లైడార్ సర్వేతో వనరుల మ్యాపింగ్
- అన్ని విభాగాల విభజనలో ఏకరూపత
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే 14 (వార్తాప్రభ) : తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో వివిధ రకాల నిర్మాణాలు, ఇతర సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ సులభతరంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి అధ్యయనంతో సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పౌర సేవలు, అనుమతులపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్‌లో వివిధ రకాల నిర్మాణాలకు ప్రజలు పలు విభాగాలకు దరఖాస్తులు చేసుకొని ఆయా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఏదైనా నిర్మాణం లేదా గృహాలు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన సేవలకు ఒకే ప్లాట్‌ఫాంపై దరఖాస్తు అందజేస్తే వారికి అవసరమైన సేవలన్నింటికి సింగిల్ విండోలో అనుమతి లభించేలా ఉండాలన్నారు. ఇందుకు రెవెన్యూ, పురపాలక, జల వనరులు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ తదితర విభాగాలు సంయుక్తంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా శాఖల వసూలు చేసే బిల్లుల సైతం ఒకేసారి, ఒకే విండో ద్వారా చెల్లించే విధానం ఉండాలన్నారు. వినియోగదారులు చెల్లించే మొత్తాన్ని ఆయా విభాగాల ఖాతాల్లో జమ అయ్యే విధానాన్ని రూపొందించాలన్నారు. ఈ క్రమంలో ఆస్తులు, వనరుల గుర్తింపునకు లైడార్ సర్వే చేయాలని... మరింత సులభతర విధానాల అధ్యయనానికి నిపుణుల సలహాలు తీసుకోవాలని సీఎం సూచించారు. పౌర సేవలు మెరుగ్గా అందేందుకు గానూ వివిధ శాఖల విభజనలో ఏకరూపత ఉండాలని సీఎం సూచించారు. అనుమతుల ప్రక్రియలో అనవసరమైన జాప్యం చేయకూడదని, ఏ కారణం లేకుండా అనుమతులను నిరాకరించడానికి వీల్లేదన్నారు. ఏదైనా కారణం చేత అనుమతులకు ఆలస్యమైతే అందుకు కారణాలు ఏమిటో దరఖాస్తుదారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి ఏం చర్యలు తీసుకోవాలో కూడా అధికారులే సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం..

- సిట్ విచారణకు హాజరైన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి
- ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరం ల
- సుప్రీంకోర్టు ఆదేశాలతో సిట్ ముందుకు వచ్చిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

విజయవాడ,మే 14 (వార్తాప్రభ) : ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్నట్లుగా భావిస్తున్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి బుధవారం నాడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తమ న్యాయవాది మన్మధరావుతో కలిసి సిట్ అధికారుల ముందుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) మరియు జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అత్యంత కీలకంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి. వీరి ప్రమేయం లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నతాధికారులను కలవడం కష్టసాధ్యంగా ఉండేదని, నియోజకవర్గాల్లో పనులు జరగాలంటే వీరి ఆమోదం తప్పనిసరి ప్రచారం జరిగింది. ఈ మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అరెస్ట్ అనంతరం సిట్ అధికారులు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. ఈ కేసులో ఇప్పటికే సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణుక్య, దిలీప్‌లతో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం నాడు ఈ కేసుతో సంబంధమున్న గోవిందప్ప బాలాజీని కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. గోవిందప్ప బాలాజీ కోర్టు విచారణ కొనసాగుతున్న తరుణంలోనే, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అనూహ్యంగా సిట్ కార్యాలయానికి చేరుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వీరిద్దరినీ అరెస్ట్ చేసేందుకు సిట్ అధికారులు గత కొన్ని రోజులుగా గాలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, వారు తమ పలుకుబడిని ఉపయోగించి దర్యాప్తు అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారనే ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే, వారు సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, మే 16వ తేదీ వరకు వారిపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు సూచిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే వారు నేడు విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో వీరిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా మద్యం పాలసీ రూపకల్పన ఎలా జరిగింది, ఎవరి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ మొత్తం నడిచింది, కీలక నిర్ణయాలు ఎక్కడి నుంచి వెలువడ్డాయి వంటి అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం.


## దస్తావేజు పోయినది

తెలంగాణా, కె.వి.రంగారెడ్డి, జీడిమెట్ల, వట్టాబషీరాబాద్, యన్.సి.ఎల్.సిందు, బ్లాకు నెం.యఫ్, ఫ్లాట్ నెం.506 కాపురస్తురాలు రామిశెట్టి కోటేశ్వరరావు గారి భార్య అచ్చుకోలు అనురాధ అను నేను ది.01-05-2025వ తేదీన విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.15702/2006రు గల లింకు దస్తావేజును భవానీపురం బ్యాంకు సెంటర్ నందు ఫోటోస్టాట్ తీసుకొని వస్తుండగా ఒరిజినల్ దస్తావేజు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్ జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9703666466

## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పూర్ణానందంపేట, దేవిడ్‌వీధి, డోరు నెం.17-4-14 కాపురస్తురాలు మొహమ్మద్ రియాజ్ గారి కుమార్తె మొహమ్మద్ సాదిఖ అను నేను ది.23-04-2025వ తేదీన ఇంటి వద్ద నుండి గాంధీనగర్‌లోని జిరాక్సు సెంటర్‌కు వచ్చియుండగా నా బండికి తగిలించి ఉన్న సంచిలో విజయవాడలో ది.13-11-2024న జారీచేసిన పాస్‌పోర్టు నెం.S5227473 మరియు కొన్ని కాగితములు పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 6304638429


# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు

- రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత
- త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు
- రూ.5 కోట్ల థ్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేస్తాం
- 3 నెలలకోసారి ఆప్కో ద్వారా చేనేత దుస్తుల కొనుగోలు
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట
- వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై విస్తృత ప్రచారం
- సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగం : మంత్రి సవిత





విజయవాడ,మే 14 (వార్తాప్రభ) : దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్లూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతలకు త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు చేయనున్నామన్నారు. చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్ లో రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చిన నేతన్నలతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సవిత బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేనేత రంగ అభివృద్ధికి సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతల అభివృద్ధికి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నూతన డిజైన్ల తయారీలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తయారైన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మినీ కస్టర్లు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం 92,724 మందికి రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు.

**దసరాలోగా సహకార సంఘ ఎన్నికలు..** చేనేత సహకార సంఘాల బలోపేతానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా సహకార సంఘ ఎన్నికలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోందన్నారు. దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుతో పాటు నిద్రావస్థలో ఉన్న సంఘాలను క్రియాశీలకంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**3 నెలలకోసారి ఆప్కో ద్వారా కొనుగోలు..** నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం నేతన్నల నుంచి ఆప్కో ద్వారా ఆరు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇకపై మూడు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు బకాయిలను కూడా విడతలవారీగా చెల్లించున్నామన్నారు. థ్రిఫ్ట్ పథకం కింద కేటాయించిన రూ.5 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట..** ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ పార్కుల్లో యూనిట్ల స్థాపనకు నేతన్నలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. వర్క్ షెడ్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో చేనేతలకు అదనంగా రూ.50 వేలు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ లో ఉన్న ఎన్.హెచ్.డి.ఎస్. రీజనల్ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందజేస్తామని, సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగమని మంత్రి సవిత తెలిపారు.

**వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై ప్రచారం..** చేనేత అమ్మకాలు పెరిగేలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలోనూ ఎగ్జిబిషన్లు

- 8లో

## గూడూరు లో రాయితీపై పశువులు దాణా పంపిణీ



**పెడన,మే 14 (వార్తాప్రభ) :** పాడి పరిశ్రమ ప్రగతికి ప్రోత్సాహంగా స్థానిక పశువైద్యశాల గూడూరు నందు 50% రాయితీపై పశువుల దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసి చైర్మన్ పోతన లక్ష్మీ స్వామి నాయుడు పాల్గొని పాడి రైతులకు దాణా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ప్రభుత్వం అందించే పథకాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ ఏడి కొనకళ్ళ బాబురావు సర్పంచ్ లింగం సులోచన రాణి కూటమి నాయకులు దాసరి ఉమా సాయిరాం ఎన్ ఏ బేగ్ పోతన రామోజీ గోపి నాగబాబు బాసం శెట్టి విజయ్ డాక్టర్ విజయకుమార్ పడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన వైసిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు, మే 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో సీయోను ప్రార్ధన మందిరం నందు (జయరాజు చర్చి ) ముండ్లపాడు గ్రామానికి చెందిన కటారపు యేసురత్నం–వెంకటరావమ్మ కుమారుడు రఘువర్మ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీం–ర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, ముండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నరాల మధుసూదన్ రెడ్డి, మిరియాల నాగయ్య, జక్కులూర్ వెంకట్రావు, కట్టరపు ఏసురత్నం, మిరియాల ఆనంద్, కుక్కమూడి బాబు, నాగవరపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి సీబీఎస్ఇ ఫలితాల్లో ఘన విజయం సాధించిన బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్




**నూజివీడు,మే 14 (వార్తాప్రభ) :** నూజివీడు మండలంలోని బోర్వంచ గ్రామంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 2024%–%25 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి తన ప్రతిభను చాటుకుంది. విద్యార్థులు తమ శ్రమతోనే కాక, పాఠశాల నిబద్ధతకు నిదర్శనంగా ఈసారి కూడా మండలంలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ముఖ్యంగా మండలంలో ప్రథమ ర్యాంకును ఎం. దృతి %– 476/500 (E,T,M,S&S) సాధించగా, ద్వితీయ ర్యాంకును బి. సాయి స్నేహిత %– 474/500 (E,T,M,S&S) సాధించింది. ఇలాంటి గొప్ప విజయంతో పాటు, విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించటం విశేషం అని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఇది విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అనుభవం, తల్లిదండ్రుల సహకారానికి ప్రతిఫలమని భావిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాల యాజమాన్యం తరఫున మా విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మీ అభ్యాసం, ఆచరణ, అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తాము. మీరు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. "విద్య ఆత్మను వెలిగించే దీపం" అనే మాటను నమ్ముతూ, మా విద్యార్థులు దేశానికి ఎంతో గొప్ప సేవలందించగల స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాము." అని విద్యార్థులకు బెతెస్డా ఇంటిగ్రేటెడ్ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది.

## వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన



**కాకినాడ,మే 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ, తాడేపల్లి,గుంటూరు జిల్లా వారు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటాజీ ఫర్ హెచ్.ఐ.వి., ఎయిడ్స్, క్లస్టర్ కాకినాడ వారు సంయుక్తంగా 13 మే 2025 నుండి 29 మే 2025 వరకు కాళా జాతర బృందాలతో వీధి నాటకాల ద్వారా హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీరామ్ కాలనీ, పార్లోపేట, కాకినాడ, కాకినాడ. మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో వీది నాటకం ద్వారా హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించాడు, హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ సుఖవ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి ,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలీ, హచ్.ఐ.వి.,ఎయిడ్స్, సుఖవ్యాధులు క్షయ వ్యాధి సంభందం గూర్చి,సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, కండోం ఉపయోగం గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు,కెవిఆర్.శైలజ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, కాకినాడ జిల్లా,ఎ.బుజ్జి బాబు జిల్లా సూపెర్వైసోర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మూగు రాజు,శైలజ,ఎఎన్ఎం, వరలక్ష్మి,ఎఎన్ఎం ఆశ వర్కర్స్,వినోద్ బాబు, ఐసీటీసీ కాన్సిలర్,ఉమా మనో వికాస కేంద్రం సంస్థ నుండి రాజా, మోహన్, సోంబాబు,సుబ్బారావు, దేవరాజు పాల్గొన్నారు.

# బుడమేరు సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించండి

● ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి విజ్ఞప్తి చేసిన మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం,మే 14 (వార్తాప్రభ) :** బుడమేరు అభివృద్ధితో పాటు, గత ఏడాది ఆకస్మిక వరదల వల్ల మైలవరం నియోజ కవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న వాగులు, చెరువులు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలువల అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం తెలిపారు. గత ఏడాది సంభవించిన వరదల భీభత్సానికి మైలవరం నియోజకవర్గం పూర్తిగా దెబ్బతిందనీ, దీనివల్ల కోతులవాగు, పులివాగు, ఒకసారిగా వరద బీభత్సంతో పొంగి పొర్లాయని ముఖ్యమంత్రికి వివరించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ వాగులు అన్ని బుడమేరులో కలుస్తాయనీ, వీటితోపాటు 50కి పైగా చెరువుల కట్టలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలు, వాగులు, వంకలు కూడా చాలాచోట్ల గండ్లు పడి తెగిపోయాయని ముఖ్యమంత్రి కి తెలియజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బుడమేరు 70 శాతంకు పైగా మైలవరం నియోజకవర్గంలో ఉందనీ, దీనికి అనుబంధంగా ఉన్న కోతుల వాగు, పులివాగులు కూడా ఇక్కడే ఉన్నాయన్నాని సీఎం కు తెలియ జేయడం జరిగిందని అలాగే గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వచ్చిన ఆకస్మిక వరదల వల్ల గ్రామాలకు రక్షణగా ఏర్పాటు చేసిన కరకట్టలు, పొలాలకు రక్షణగా ఏర్పాటు చేసిన కట్టలు కూడా పూర్తిగా కొట్టుకుపోయాయని ముఖ్యమంత్రి కి వివరించామన్నారు. వీటన్నింటి కి మరమ్మతులు, ఇంకా వాగులు, చెరువులు, సాగర్ కాల్వల అభివృద్ధికి కూడా అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో అప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా గండ్లు పూడ్చుగా, చేసిన పనులకు నిధులు విడుదల చేయలేదనీ, బుడమేరును, దానికి అనుబంధంగా ఉన్న కాల్వలను, వాగులను, చెరువులను శాశ్వతంగా అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాల్సిం దిగా ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పనులను పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కి వివరించినట్లు శాసనసభ్యులు కృష్ణప్రసాదు పేర్కొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# ముగిసిన నైపుణ్య శిక్షణా తరగతులు

● శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు,విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ
● ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ సాధించిన భూక్యా హరిణి కి రూ. 10 వేలు చెక్ అందజేత
● ముఖ్య అతిదిగా విచ్చేసిన కాటంనేని దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కోయసుధ





**మైలవరం,మే 14 (వార్తాప్రభ) :** నైపుణ్యశిక్షణ కార్యక్రమంలో భాగంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో గత కొన్నిరోజులుగా కంప్యూటర్, టైలరింగ్,మగ్గం డిజైనర్ వర్క్ బ్యూటిషియన్ విభాగాలలో విద్యార్థులకు మహిళలకు శిక్షణ ఇస్తున్న విషయం విదితమే. అయితే శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు, మహిళలకు ట్రస్ట్ ల ద్వారా బుధవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో కోయసుధ అధ్యక్షతన జరిగిన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోస్ట్ గౌరవ అధ్యక్షులు కాటంనేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణకు ముందుగా ఇటీవల మరణించిన మోస్ట్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రామారావు చిత్రపటానికి కాటమనేని ట్రస్ట్ ల నిర్వాహకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటర్మీడియట్ లో స్టేట్ ఫస్ట్ సాధించిన భూక్య హరిణి కి నీట్ కోచింగ్ నిమిత్తం మోస్ట్ ట్రస్ట్ సభ్యులు రూ. 10,000 లు చెక్ అందించారు. అలాగే విద్యార్థులందరికీ ధృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవ్వాజి రామారావు మనమధ్య లేకపోవడం విచారకరమన్నారు. మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి శిక్షణ తరగతులు మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడతా యని పేర్కొన్నారు. మోస్ట్ జాయింట్ సెక్రటరీ సూరిమంచి వసుకుమార్ మాట్లాడుతూ నేటి పోటీతత్వ సామాజంలో ఎంతో నైపుణ్యం, ఓర్పు యువతకు చాలా అవసరమని సూచించారు. మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోస్ట్, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శులు సగ్గుర్తి విజయ లక్ష్మి, జూలకంటి ప్రసాద్, కోశాదికారులు అమీర్ హంజ,ద్రోణవల్లి విజయలక్ష్మి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదనరావు, మన్నే శ్రీనివాసరావు,దునకా ప్రసాద్, సూర్యనారాయణ, కోటేశ్వరరావు, వీరాచారి, సీతారామయ్య, మైక్ బాబురావు,కృష్ణ కుమారి,షహేద,వీరరాజు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి: సామినేని ఉదయభాను





**విజయవాడ,మే 14 (వార్తాప్రభ) :** విజయవాడ పున్నమి ఘాట్ శ్రీ దుర్గా భవాని దేవస్థానం త్రయాహ్నిక దీక్షా పూర్వక పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమంలో భాగంగా స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతంలో భారీ దేవస్థానాన్ని అమ్మవారి పేరిట నిర్మించడం శుభసూచకమన్నారు. అమ్మ వారి ఆశీస్సులు దేశ ప్రజలతో పాటు భారతదేశ సైన్యానికి కూడా ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గుడి నిర్మాణం కోసం పార్టీ నాయకులు ఎస్ ఎన్ మూర్తి లక్ష రూపాయలు విరాళం కూడా అందించడం అభినందనీయ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నాయకులు కొప్పిరెడ్డి సూర్య నారాయణమూర్తి, స్టాలిన్ ,బియ్యాజి గన్ను శంకర్, ముద్రబోయిన దేవిక, కురాకుల సురేష్ గంజి పవన్, రాజా నాయుడు, తమ్మిన లీల కరుణాకర్, కురాకుల సురేష్, నామన కార్తీక్ చంద్ర , మారేపల్లి శ్యాంసుందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 24 లక్షల రూపాయలతో 333 మీటర్ల సిసి రహదారి నిర్మాణ పనులు

● పనులు పరిశీలించిన జనసేన నేతలు ● కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ ● ఎమ్మెల్యే మండలి కృషితో అత్యధికంగా సిసి రహదారుల నిర్మాణం ● కోడూరు మండల జనసేన పార్టీ నేతలు వెల్లడి



**కోడూరు,మే 14 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముందడుగు వెళ్లే రహదారి పక్కన గల తడి చెత్త పొడి చెత్త సంపద కేంద్రం వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జరుగుతున్న పనులను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుండి 24 లక్షల రూపాయలతో 333 మీటర్ల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ పట్టిందని, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ కృషితో కోడూరు మండలంలో పెద్ద ఎత్తున సిసి రహదారి నిర్మాణ పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకే యుగంధర్ రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత ,పట్నాధ్యక్షులు కోట రాంబాబు, నీటి సంఘాల అధ్యక్షులు బడే భవనారాయణ , సిద్దినేని అశోక్ నాయుడు, జరుగు ఆదినారాయణ, ఎంపీటీసీ లంకే భాస్కరరావు,పూత బోయన కరుణ్ కుమార్, కాగిత రామారావు, ముద్దినేని చందర్రావు, బచ్చు వెంకటేష్ అప్పికట్ల వినోద్, కడవకొల్లు రంగా, బెల్లంకొండ సుబ్బయ్య, మల్ల వెంకటేశ్వరరావు, కొప్పనాతి అంజి, తోట అశోక్,కాసులు, బచ్చు పూర్ణచంద్రరావు, తుంగల నారాయణ,మంగళగిరి శ్రీనివాసరావు, తిరుపతి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు అవుట్ పాల్స్ స్లూయిజ్ పునర్నిర్మాణం చేపట్టండి..



**కోడూరు, మే 14 (వార్తాప్రభ) :** కోడూరు అవుట్ పాల్స్ స్లూయిజ్ పునర్నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని రైతులు కోరుచున్నారు. అవుట్ పాల్స్ గేట్లు తుప్పు పట్టి విరిగిపోవడంతో కృష్ణానది నుంచి సముద్రపు ఉప్పునీరు నేరుగా పంట పొలాలలోకి చేరుతుందని ఆందోళన చెందుతున్నారు. ఉప్పునీరు నేరుగా పంట పొలాలలోకి చేరుట కారణంగా ఈ సంవత్సరం నారుమడి దశలోనే రెండుసార్లు మునిగి తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. గతంలో తాత్కాలిక ఫైబర్ గేట్లు ఏర్పాటు చేస్తానని ఇరిగేషన్ అధికారులు తెలిపారని, ఫైబర్ గేట్లైన వెంటనే అమర్చి ఉప్పునీటి సమస్యను పరిష్కరించాలని కోరుచున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఘన విజయం దేశానికి గర్వకారణం..



**మోపిదేవి/అవనిగడ్డ,మే 14 (వార్తాప్రభ) :** ఆపరేషన్ సిందూర్ ఘన విజయం సాధించడం దేశానికి గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేసే క్రమంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మోపిదేవి మండల పరిషత్ ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల జాతీయ పతాకం తో తిరంగా ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ప్రధాన సెంటర్ లో అమర వీరులకు నివాళులు అర్పించారు. నియోజకవర్గ నాయకులు మండలి వెంఖట్రామ్, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామాదాసు, వెంకటరమణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక కుటుంబానికి 11 వేలు ఆర్థిక సహాయం..



**పెనుగంచిప్రోలు,మే 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ ప్రధాన అర్చకులు, అమ్మ వారి మాలధారణ వ్యస్థాపకులు గురుస్వామి అయిన క్రీర్తిశేషులు మర్రే బోయిన. రామాదాసు, వీరి తనతరం. మర్రే బోయిన. వెంకటరమణ కూడ పై పదవులు చేసి స్వర్గస్తు అయిన్నారు. ప్రస్తుతం రామాదాసు కుమార్డు..గోపి. ఆలయ ప్రధాన అర్చకులు గా కొనసాగుతున్నారు. మర్రెంబోయిన రామదాసు వెంకట రమణ మెమోరియల్ చారిటట్రబుల్ ట్రస్ట్ అనేది కేవలం ఒక స్వచ్ఛంద సంస్థ, సంస్థ ను నూతనంగా ఏర్పాటు చేసిన్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి యొక్క దేవస్థానం లోని కార్యక్రమాలు గురించి భక్తులకు తెలియ చేయడం ద్వారా దేవస్థానము అభివృద్ధికై కృషి చేయడం,శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దీక్ష తీసుకున్న స్వాముల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయాలనే సంకల్పం జరిగి యున్నది. మొదటి సారిగా ఈ ట్రస్ట్ ద్వారా నలబోతు వెంకట్రావు, జయలక్ష్మి వై.శ్రీనివాసరావు (వెల్లలూరు, ) కె. రాంబాబు ,కె.శ్రీను, ఎస్.కాసిం, ఎం.కృష్ణ , బి.పుల్లారావు , జి. శ్రీను , వై.వినోద్, సీహెచ్ నాగేశ్వరరావు, అందరూ కలసి బుధవారం తుఫాన్ కాలనీకి చెందిన చల్లా నరసింహారావు అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు బుధవారం రూ.11,000/– ఆర్థిక సాయం అందించారు. అనంతరం నరసింహారావు కుటుంబసభ్యులు ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెడనలో పాఠశాల సంసిద్ధత మేళా ప్రారంభం





**పెడన,మే 14 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలో పాఠశాల మేళా సంసిద్ధత కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమగ్ర శిశువు అభివృద్ధి సేవా పథకం( ఐసిడియస్ ) పట్టణ సెక్టార్ పరిధిలోని బంటుమిల్లి ప్రాజెక్టు సిడిపిఓ సముద్రవేణి ఈ మేళాను స్థానిక 11వ వార్డులో బుధవారం ప్రారంభించారు. ఐటిసి బంగారు భవిష్యత్తు ప్రథమే వారి సహకారంతో మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లులనుద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లల మనోవికాసానికి చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉన్న వస్తువులతో పిల్లలకు అభ్యాసం చేయించాలని సూచించారు. పిల్లల ఆసక్తిని బట్టి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఫలితంగా వారిలో ఉత్సాహం ఉల్లాసం సామాజిక స్పృహ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం చేసిన వినూత్న ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. 20 మంది చిన్నారులు హాజరు కాగా పదిమంది చిన్నారులకు ఎస్ ఎస్ చేసి ప్రగతి నివేదికను సిడిపిఓ అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పవల్లి ప్రథమే జిల్లా కోఆర్డినేటర్ వినీల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత అందరికీ అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు.

## టిడిపి నూతన కమిటీ



**ఆగిరిపల్లి, మే 14 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైనది ఆగిరిపల్లి గ్రామ పార్టీ పామర్తి నరసింహారావుని, పార్టీ ప్రధాన కార్యదర్శిగా సగుర్తి లక్ష్మణరావుని కమిటీ గా గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ పరిశీలకులుగా నూజివీడు వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ మరియు తుమ్మల ఆది మరియు బత్తుల మాధవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి గ్రామ పార్టీ ప్రముఖులు, మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 14 (వార్తాప్రభ ప్రతినిధి) సుజాతనగర్,భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వారం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు.మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ఆర్ నమ్మకమైన చేయూత!!

- ఆశయం తప్ప ఆశించడం తెలియని హరీష్ రెడ్డి
- నిరుపేదల ఆపన్న హస్తం
- ఆటో కార్మికుల ప్రత్యక్ష దైవం
- ఆముల నారాయణ
- జాహిద్ పాషా



పెద్దపల్లి/ గోదావరిఖని: మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)వీహెచ్ఆర్ నమ్మకమైన చేయూతకు ఒక కుటుంబం బాగు పడినది. తన రెక్కల కష్టంతో కుటుంబాన్ని సాకలేని దిక్కుతోచని స్థితిలో ఉన్న అతనికి ఉపాధి అవకాశం కల్పించారు. వివరాల్లోకి వెళితే.... పుట్టెడు కష్టాల్లో ఉన్న గోదావరిఖని ఐబీ కాలనీకి చెందిన మహమ్మద్ అతరుద్దీన్ ఆటో కొనుక్కోవడానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ముఖ్య అతిథులు మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జహీద్ పాషా. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ...... ఆశయం తప్ప ఆశించడం తెలియని హరీష్ రెడ్డి మహానుభావులు అని ప్రశంసించారు. నిరుపేదల ఆపన్న హస్తం అని ఆటో కార్మికుల ప్రత్యక్ష దైవం అని నిరుపేద మహిళల వివాహానికై ఆర్థిక సహాయం అందించే అన్న అని కొనియాడారు. పుట్టిన ప్రాంతం కోసం నిత్యం సేవా కార్యక్రమాలను విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించడం వెలకట్టలేని సేవా అని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, బక్కి కిషన్, శ్రీనివాసరావు, సంపత్, మోహన్ రావు, గోపి, రమేష్, రాజ్ కుమార్, ఖాజా, మొయినుద్దీన్, తహసిన్ తదితరులు పాల్గొన్నారు.

## మరో ఐదురోజులు వానలే.. హెచ్చరించిన ఐఎండీ

హైదరాబాద్,మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో రాగల మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది.ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.మంచిర్యాల, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 16న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని హెచ్చరించింది. అలాగే, శని, ఆదివారాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# ఘనంగా "యాదవ నేత" బద్దుల బాబురావు జన్మదిన వేడుక









హైదరాబాద్,మే 14 (వార్తాప్రభ ప్రతినిధి) :అఖిల భారత యాదవ మహాసభ జాతీయ సంరక్షకులు మరియు యాదాద్రి యాదవ్ భవన్ అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్ జన్మదిన శుభసందర్భంగా మంగళవారం కాచిగూడ నింబొలిఅడ్డ లోని వారి నివాసంలో జన్మదిన వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, మైల్ కోల్ బాల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల హరిబాబు యాదవ్, పొచబోయిన శ్రీహరి యాదవ్, జె కె శేఖర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు కన్నె రమేష్ యాదవ్, చిట్టబోయిన లడ్డు యాదవ్,దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మరియు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ యేషాం మనీష్ యాదవ్, ఎన్ వేణు గోపాల్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వినోద్ యాదవ్, గంగాధర్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మెయిల్కోల్ మహేంద్ర యాదవ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శులు రాజబోయిన సంతోష్ యాదవ్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, రాష్ట్ర యువజన కోశాధికారి మణి యాదవ్ , కార్యదర్శి నుచ్చు శివ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం విజయ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు పేరమోని లక్ష్మీపతి యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రవీందర్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన ఉపాధ్యక్షులు నాగపురి మహేష్ యాదవ్, గోల్కొండ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు ఉష్కల పాండు యాదవ్ , జామ్ బాగ్ "యాదవ్ భవన్" ట్రస్టు చైర్మన్ చిట్టబోయిన నంద కిషోర్ యాదవ్, సభ్యులు శైలాండర్ యాదవ్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, సురేష్ యాదవ్ మరియు స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని పూల మాలలు, శాలువాలతో బాబురావు యాదవ్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు.

# దేశ పరిరక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వీర సైనికులకు ఘన నివాళులు.

### అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్



హైదరాబాద్, మే 14 (వార్తాప్రభ ప్రతినిధి): భారతదేశ పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులకు అఖిల భారత యాదవ మహాసభ గుండె నిండిన శ్రద్ధాంజలి అర్పిస్తుందని రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ ఆదేశాల మేరకు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ యువజన నాయకులతో కలిసి వీర జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి..జై జవాన్..అంటూ..నినదించి ఘన నివాళులర్పించారు. .ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశ రక్షణ కోసం సాహసంతో పోరాడి ప్రాణాలు కోల్పోయిన వీరుల ధైర్యాన్ని, త్యాగాన్ని, దేశభక్తిని సర్వదా గౌరవిస్తున్నాం అని యశ్వంత్ అన్నారు. ఇప్పటివరకు ఐదుగురు సైనికులు మరణించినట్లు సమాచారం ఉంటే అందులో ఇద్దరు యాదవ జాతి నుంచి ఉండటం బాధాకరమైన.... తమ జాతికి గర్వకారణనన్నారు.వీరుల త్యాగాన్ని భారతదేశం ఎప్పటికీ మరచిపోదని,వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరుల సేవలకు శిరసు వంచి నివాళులర్పిస్తున్నామని యశ్వంత్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రాజబోయిన సంతోష్ యాదవ్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, రాష్ట్ర యువజన కోశాధికారి బద్దుల మణి యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం విజయ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు పేరమోని లక్ష్మీపతి యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాయనోళ్ల రవీందర్ యాదవ్ , గ్రేటర్ హైదరాబాద్ యువజన ఉపాధ్యక్షులు బొల్ల రాజశేఖర్ యాదవ్, నాగపురి మహేష్ యాదవ్, యువజన నాయకులు ముద్దం సాయి యాదవ్, సన్నీ యాదవ్, లడ్డు యాదవ్, సుమంత్ యాదవ్, విశాల్ యాదవ్, చందు యాదవ్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు

- అపూర్వ ఘన స్వాగతం
- గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం





ములుగు, మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)ములుగు జిల్లా రామపాలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

# కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు హాజరు కానున్న సి.ఎం. రేవంత్ రెడ్డి

### సి.ఎం. చే సరస్వతి పుష్కర ఘాట్ ప్రారంభం

హైదరాబాద్, మే 14 (వార్తాప్రభ ప్రతినిధి): జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 వ తేదీన ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద సరస్వతి ఘాట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ పుష్కర ఘాట్ ప్రారంభం అనంతరం, కాళేశ్వర త్రివేణీ సంగమంలో ముఖ్యమంత్రి పుణ్యస్నానం ఆచరిస్తారు. ముఖ్యమంత్రి తోపాటు పలువురు మంత్రులు కూడా ఈ పుష్కరాలలో పాల్గొంటారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అరుదైన సరస్వతి మహా పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. రేపు , (15 న) ఉదయం 5 .44 గంటలకు తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ సంకల్పంతో పాటు పుష్కర స్నానం ఆరంభిస్తారు. ప్రతీ రోజూ ఉదయం 8 .30 గంటలనుండి 11 గంటల వరకు యాగాలు నిర్వహిస్తారు. ప్రతీ రోజూ సరస్వతి ఘాట్ లో 6 .45 నుండి 7 .35 గంటల వరకు సరస్వతి ఘాట్ లో ప్రత్యేక సరస్వతి నవరత్న మాలహారతి నిర్వహిస్తారు. పుష్కర్ స్నానం ఆచరించేవారికి తాత్కాలిక టెంట్ సిటీ లను ఏర్పాటు చేశారు. వీటితో పాటు రోజూ రాత్రి కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**12 యేళ్ల తర్వాత బృహస్పతి మిధునరాశిలో** .. సరస్వతి నదిని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" (అదృశ్య నది) గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారు. బృహస్పతి దేవ గురువు . బృహస్పతి జ్ఞానం, విద్య , ఆధ్యాత్మికతకు అధిపతిగా పరిగణించబడుతున్నాడు. బృహస్పతిని గురుగ్రహం అని కూడా అంటారు. గురువు ఏడాదికి ఒకసారి తన రాశిని మార్చుకుంటాడు. ఒక రాశి నుంచి వెళ్లిన తర్వాత అదే రాశిలోకి అడుగు పెట్టడానికి 12 యేళ్లు పడతాయి. ఏ రాశి లో సంచరిస్తాడో ఆ రాశి వారికి శుభప్రదంగా ఉంటుంది. ఈ సంవత్సరం మే 14 న రాత్రి 10.35 గం మిథునరాశిలోకి బృహస్పతి అడుగు పెట్టనున్నాడు...సరస్వతి నది అంతర్వాహినిగా కాళేశ్వరం దగ్గర ప్రవహిస్తుంది .. .. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతుందని.. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని కాళేశ్వరం పుణ్యక్షేత్ర ఆలయ అర్చకులు వివరించారు. మే 15 నుంచి 26 వరకు పుష్కర కాలం ఉంటుందని వివరించారు.

## అగ్ని ప్రమాదంలో వాహనాలు దగ్గదం

సికింద్రాబాద్, మే 14 (వార్తాప్రభ ప్రతినిధి): సికింద్రాబాద్ బోయిన్‌పల్లి పరిధిలో అగ్నిప్రమాదం జరిగింది. ఓ గ్యారేజీలో పాఠశాల బస్సుకు డెంటింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడి పక్కనే ఉన్న లారీ, టాటా ఏస్ వాహనానికి వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధం కాగా.. లారీ, టాటా ఏస్ వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఒకే దేశం ఒకే ఎన్నిక సంచలన ఆలోచన!!

- ఖర్చుతో పాటు సమయం ఆదా
- ప్రభావితానికి పూర్తి అడ్డుకట్ట
- బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య



పెద్దపల్లి/ గోదావరిఖని: మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)ఒకే దేశం ఒకే ఎన్నిక సంచలన సంస్కరణ అని బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అన్నారు. మంగళవారం సాయంత్రం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై ఆమె మాట్లాడారు. దేశమంతుడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుంది అన్నారు. జెమిలీ ఎన్నికలు నిర్వహించడం వలన ఒక ప్రాంతపు ఎన్నిక ఫలితాలు మరో ప్రాంతంపై ప్రభావితం చూపకుండా చేస్తాయని అన్నారు. తరచూ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని అన్నారు. ప్రలోభాలను సైతం అరికట్ట వచ్చని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు శివాజీ, స్వామి, లక్ష్మీ నారాయణ, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



కొత్త గూడెం. మే 14 (వార్తాప్రభ ప్రతినిధి) నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని కొత్త గూడెం. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సుజాతనగర్ మండలం లోని నిమ్మల గుండెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా?వి లక్ష్మినారాయణమ్మ మాట్లాడుతూ రైతులు అధికంగా రసాయనిక ఎరువులు వాడటం వలన భూఆరోగ్యం సమస్యలు వస్తున్నదని, ఇదే పరిస్థితి కొనసాగితే ముందు ముందు పంటలు పండించడం చాలా కష్టతరమవుతుందని అన్నారు, రైతులు రైతులు రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఉద్యాన పంటలలో ప్రస్తుతం చేపట్టవలసిన చర్యలగురించి, మునగ వెదురు పంటల సాగు వివరాలను రైతులకు వివరించారు అనంతరం సుజాతనగర్ వ్యవసాయ అధికారి నర్మద ఉద్యాన అధికారి స్రవంతి వారి విభాంగాల స్కీములు గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వివరించారు. ఏ ఈ వో, శరత్, 38 మంది రైతుసోదరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి ప్రజాపాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది : రాకేశ్ రెడ్డి

హైదరాబాద్ మే 14 (వార్తాప్రభ ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది అని బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో ఏదో ఒక మూలన కూల్చివేతలు రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. వరంగల్, నాగర్ కర్నూల్‌లో రోడ్డు పక్కన ఉన్న పేదల షాపులను కూల్చారు. అందగత్తెల కోసం రోడ్డు పక్కన పేద ప్రజల షాపులను కూలుస్తారా? అందగత్తెలను తీసుకువచ్చి అందమైన గోడలను చూపెడితే అందం వస్తుందా? అందమైన పాలనతో రాష్ట్రానికి అందం వస్తుంది. బుల్డోజర్ తీసుకువచ్చి కూలగొట్టడం ప్రజాపాలనా? ప్రజలతో మాట్లాడి సమస్యలను ఎందుకు పరిష్కరించరు? రాష్ట్రంలో కట్టడాల కంటే కూల్చివేతలు ఎక్కువ జరుగుతున్నాయి. హైడ్రా, మూసీ, లగచర్ల, హెచ్?సీయూ, వరంగల్, నాగర్ కర్నూల్‌లో పేదలపై దాడి చేస్తున్నారు అని రాకేశ్ రెడ్డి మండిపడ్డారు.కేటీఆర్ ఎస్400 మిస్సైల్‌లా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. రైతుబంధుకు డబ్బులు లేవని అందాల పోటీలకు రూ. 200 కోట్లు ఖర్చు పెట్టారు. అబద్దాలు చెప్పి ఆకాశంలో విహరిస్తే ప్రభుత్వానికి అందం రాదు. రాష్ట్రం పరువు పోయిందని అందాల పోటీలతో పరువును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందాల పోటీలతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏంటి? కేటీఆర్ ఫార్ములా-ఈ రేస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తే, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఫార్ములా-ఈ రేస్ రద్దు చేశారు. ఫార్ములా-ఈ రేస్‌తో రాష్ట్రానికి రూ. 700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని నీల్సన్ అనే సంస్థ చెప్పింది. ఫార్ములా-ఈ రేస్‌పై, కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లింది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే సినీ, క్రీడా ప్రముఖులు వచ్చారు. అందాల పోటీలతో రూపాయి లాభం లేదు. అందాల పోటీ నిర్వహణ ప్రభుత్వానికి చేతకావడం లేదు. అందాల పోటీకి వచ్చిన గెస్టులను గచ్చిబౌలికి తీసుకువెళ్లి వచ్చిన కంపెనీలను చూపించాలి అని రాకేశ్ రెడ్డి సూచించారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి అలెర్ట్ మెసేజ్‌లు వచ్చినా.. అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో వరిధాన్యం నీళ్ల పాలు అవుతోంది.. కానీ అందాల పోటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉంది. అందాల పోటీలపై సీఎం రివ్యూలు చేస్తున్నారు కానీ రైతుల సమస్యలపై ఒక్క రివ్యూ చేయడం లేదు. ప్రభుత్వం కూల్చివేతలు ఆపాలి. ప్రభుత్వం కూల్చిన షాపులకు చెందిన చిరు వ్యాపారులకు నష్ట పరిహారం ఇవ్వాలి అని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎడిటోరియల్

## ఎమ్మెల్సీలు పోయినా వైసీపీ బేఫికర్ ?

ఏ రాజకీయ పార్టీకైనా తమ పార్టీ నుంచి సాధారణ కార్యకర్త వెళ్ళినా ఎంతో కొంత బాధ ఇబ్బంది ఉంటుంది. అయితే ఒక రాజకీయ పార్టీగా సుదీర్ఘ కాలం మనుగడులో ఉన్న తెలుగుదేశంతో సమానంగా పదిహేనేళ్ళ వయసు మాత్రమే ఉన్న వైసీపీలో పెద్ద ఎత్తున జంపింగ్స్ జరుగుతున్నాయి. వైసీపీ నుంచి 2014 మొదలుపెడితే ఈ రోజు దాకా వెళ్ళిన వారు ఎంతో మంది.ఆ మాటకు వస్తే పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు కూడా గోడ దాటేయడం జరిగింది. బహుశా ఇది మరే పార్టీలో ఇంత రేంజిలో ఉండదేమో అని అంటారు. దానికి కారణం వైసీపీ అధినాయకత్వం అతి విశ్వాసం ధీమా కావచ్చు. దానిని వారు ఆత్మ విశ్వాసంగా చెప్పుకోవచ్చు కూడా. వైసీపీ ఏక శిలా సదృశ్యం . ఒక్కడితోనే ఏర్పడింది. ఇంత దాకా వచ్చింది.మళ్ళీ ఆ ఒక్కడుతోనే నిర్మాణం అవుతుంది అన్నదే ఆ పార్టీ థియరీ. కానీ పార్టీ అన్నాక అందరూ ఉండాలి. నాయకుడి ప్రజాకర్షణ శక్తి ఒక చోదక శక్తిగా పనిచేస్తుంది. గ్రాస్ రూట్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టంగా ఉండాలీ అంటే కనుక కచ్చితంగా అందరినీ పార్టీ లైన్ లో ఉంచుకోవాలి. అలాగే పార్టీ కోసం ఉంచుకోవాలి.అయితే వైసీపీలో ఎవరినీ బతిమాలే సీన్ ఉండదు. వారు పోతామంటే సైలెంట్ గా ఓకే అనేస్తారు అని చెబుతారు. అలా చాలా మంది బిగ్ షాట్స్ ని వైసీపీ పోగోట్టుకుంది. ఇక చూస్తే కనుక ఓటమి తరువాత గడచిన పదకొండు నెలల కాలంలో వైసీపీ నుంచి ఎందొరో బయటకు వెళ్ళిపోయారు. ముఖ్యంగా పదవులలో ఉన్న వారు పార్టీ మారడం విశేషమే. రాజ్యసభ సభ్యులు అలా నలుగురు పార్టీ నుంచి బయటకు వచ్చారు.ఇక ఎమ్మెల్సీలుగా ఉన్న వారు కూడా వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. ఈ ప్రక్రియ అలా కొనసాగుతోంది కూడా. ఆ విధంగా చూస్తే తాజాగా శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న జకియా ఖానం వైసీపీకి తన పదవికి కూడా రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీని వల్ల వైసీపీకి భారీ షాక్ అని అంతా అంటున్నారు. అయితే వైసీపీ నిబ్బరంగానే ఉంది.ఎందుకంటే ఆమె కంటే ముందు ఒక అయిదురుగు వైసీపీని రాజీనామాలు చేశారు. వారంతా రాజీనామాలు చేసి నెలలు గడుస్తున్నా అవి ఆమోదముద్ర పొందలేదు. ఎందుకంటే శాసనమండలిలో చైర్మన్ గా ఉన్న వారు వైసీపీకి చెందిన కొయ్యె మోషెన్ రాజు. ఆయన వీటి మీద నిర్ణయం తీసుకోవాలి. ఆయన నిర్ణయం ప్రకటించడానికి కాల పరిమితి లేదు. ఆయన విచక్షణాధికారం బట్టి నిర్ణయం ప్రకటించవచ్చు.దాంతో ఈ రాజీనామాలు అక్కడ పెండింగులో ఉన్నాయి. దాంతో టెక్నికల్ గా వారంతా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలుగానే ఉంటారు. వారి రాజీనామాలు ఆమోదం పొందితేనే అవి కూటమికి దక్కుతాయి. మరో రెండేళ్ళకు పైగా మోషెన్ రాజు పదవీ కాలం ఉంది. అందువల్ల వైసీపీకి ఈ రాజీనామాల వల్ల ఇప్పట్లో వచ్చిన ముప్పేమీ లేదు అని అంటున్నారు. సో ఈ రోజున జకియా ఖానం రాజీనామా చేసినా రేపు మరొకరు చేసినా వైసీపీ బేఫికర్ గా ఉండవచ్చు అని అంటున్నారు.మరో వైపు చూస్తే రాజీనామాలు చేసి వెళ్తున్న వారు కూడా వైసీపీలోనే ఉన్నత స్థానాలు అందుకున్న వారు తప్ప వారు బయటకు వెళ్ళి ఆ రేంజిలో సాధించేది ఏదీ ఉండదని అంటున్నారు. అదే విధంగా చూసుకుంటే కనుక బలమైన నాయకులు ప్రజాకర్షణ నాయకులు వైసీపీలో జగన్ తరువాత ఆ స్థాయిలో ఎవరూ లేరు అని అంటున్నారు. ఇక వైసీపీలో నంబర్ టూ అన్నది లేదు. వన్ టూ థౌసండ్ జగనే కాబట్టి ఆ పార్టీ ఎపుడూ ధీమాగానే ఉంటుంది అని అంటున్నారు.

## ఖేలో ఇండియా యువత గేమ్స్ 2025 - బిహార్‌లో ఆంధ్రప్రదేశ్‌కు గోల్డ్ మెడల్



**జగ్గయ్యపేట మే 14 (వార్తప్రభ )** 2025లో బిహార్‌లో జరిగిన ఖేలో ఇండియా యువత గేమ్స్‌లో బ్యాడ్మింటన్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు బంగారు పతకం సాధించింది. జగ్గయ్యపేటకు చెందిన (సాప్) బ్యాడ్మింటన్ కోచ్ కీసర గోపి ఆంధ్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. ఆయన ఆధ్వర్యంలో జట్టు అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది.ఆంధ్రప్రదేశ్‌కు ఈ విజయంతో గర్వకారణంగా మారింది. జట్టు విజయానికి ముఖ్య కారణంగా కోచ్ కిసారా గోపి మార్గదర్శకత, క్రీడాకారుల కృషి మరియు శిక్షణ

## మేలు కదా! నేస్తం!




మంచినే పెంచినా
మమతనే పంచినా
మేలు కదా! నేస్తం!
చెడు వ్యసనం త్రుంచినా
లక్ష్యం ఛేదించినా
విజయం సాధించినా
మేలు కదా! నేస్తం!
మేలి పనులు చేసినా
చేయి చేయి కలిపినా
చెలిమితోడ మెలిగినా
మేలు కదా! నేస్తం!
మనసు మనసు కలిసినా
అభివృద్ధి చెందినా
శిఖరమంత ఎదిగినా
మేలు కదా! నేస్తం!
వినయంతో ఒదిగినా

గద్వాలసోమన్న,
సెల్:9866414580

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి బుధవారం విచ్చేసిన కె.ఎస్ జవహర్ కి ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ కి అభిందనలు తెలపటంతో పాటు శాలుతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. తనకి అభినందలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ కు కె.ఎస్ జవహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బాబురావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అశీష్ లాల్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, తెలుగు యువత గంపలగూడెం మండల మాజీ అధ్యక్షుడు జానకీ రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మిల్క్ కాలనీ క్రాంబే రోడ్ సింగ్ నగర్ పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ పైన గుంతలను ఎప్పటికప్పుడు సచివాలయం సిబ్బంది తమతమ సచివాలయం పరిధిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటూ రోడ్ల పైన ఎటువంటి గుంతలు లేకుండా చూసుకోవాలని అన్నారు. సింగ్ నగర్ ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న పార్కులో ప్రవేశ ద్వారమును ఏర్పరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించే విధంగా పార్కులోని మొక్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ ని ఆదేశించారు.నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు రోడ్లపై ఉన్న వ్యర్థాలను తీసివేయాలని, గార్బేజ్ పాయింట్స్ పై శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ పర్యటనలో ఇన్చార్జిచేస్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, ఛీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో కొల్లేరు సరస్సు కుళ్ళిన అన్నంతో చేపల సాగు

### చేపల పెంపకానికి చౌక మార్గం ప్రజల ప్రాణాలకు ముప్పు.





**కైకలూరు మే 14 (వార్తా ప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొల్లేరు సరస్సు, ఒకప్పుడు పక్షుల స్వర్గధామంగా, జీవవైవి ధ్యానికి నిలయంగా వెలిగిపో యిన ఈ సరస్సు ఇప్పుడు కాలుష్య భూతం ఎదురు చూస్తోంది. మత్స్యకారులు అధిక లాభాల కోసం చేపల సాగులో కుళ్ళిన అన్నాన్ని ఎరగా వాడుతూ, ఈ విలువైన సరస్సును నెమ్మదిగా కాలుష్య కోరల్లోకి నెట్టేస్తున్నారు.చేపల పెంపకానికి చౌక మార్గం, ప్రాణాలకు ముప్పుసాధారణంగా చేపల పెంపకానికి ప్రత్యేకమైన ముడి పదార్థాలు, పోషకాలు వాడాలి. అయితే, కొంతమంది రైతులు కైకలూరు మండలం గుమ్మలపాడు మరియు పందిరిపల్లిగూడెం మధ్య గల చెరువులు సైదు శ్రీను దగ్గర లీజుకు తీసుకున్న నరసింహమూర్తి అనేవారు మరి కొంతమంది రైతులు తక్కువ ఖర్చు పెట్టే ఉద్దేశంతో భీమవరం మరియు పరిసర ప్రాంతాలలో హాస్టల్లో మరియు హోటల్లో మిగిలిపోయిన మరియు కుళ్ళిపోయిన అన్నం మరియు ఇతర ఆహార పదార్థాలు దొరికే కుళ్ళిన అన్నాన్ని ఉపయోగిస్తున్నారు.ఇది చేపలకు తక్షణ ఆహారంగా పని చేస్తేనూ, దీర్ఘకాలంలో వాటి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది.ఈ చేపలు తిన్న వ్యక్తుల ఆరోగ్యంపైనా ప్రమాదం పొంచి ఉంది.పర్యావరణానికి పెద్ద ముప్పు,ఈ చెత్త ఆహారం నీటిలో కరిగే కారకాలను పెంచుతూ, ఆక్సిజన్ స్థాయిని తగ్గిస్తోంది. ఫలితంగా సరస్సులో ఉన్న ఇతర జీవరాశులు ముఖ్యంగా చిన్న జలచరాలు నివసించలేని స్థితికి చేరుకుంటున్నాయి. కొల్లేరు సరస్సు ఒక నేషనల్ వెట్‌ల్యాండ్‌గా గుర్తింపు పొందిన ప్రదేశం కావడంతో, ఇది ఒక పెద్ద పర్యావరణ ముప్పుగా భావించవచ్చు.ప్రజా సంఘాల ఆందోళన"ఇలా సాగు చేస్తూ మట్టి మీద బతుకే మట్టిలో కలిపేస్తున్నారు" అంటున్నారు స్థానిక పర్యావరణ కార్యకర్తలు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సరస్సు శు భ్రత కాపాడేందుకు నియమితులైన అధికార యంత్రాంగం చురుకుగా వ్యవహరించాలన్నది స్థానికుల అభిప్రాయం. ఈ విషయమై కొల్లేరు పరిసర ప్రాంత గ్రామస్తులు జిల్లా కలెక్టర్ మరియు ఫారెస్ట్ మినిస్టర్ ను కలవనున్నట్లు సమాచారం.

## భవానిపురం పోలీసు స్టేషన్ సస్పెక్ట్ షీటర్ పై పి ఐ టి యాక్టు

### రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీసుల పరి భాషలోనే ఎంతో ఫవర్ ఫుల్ సెక్షన్ గా భావించే పి ఐ టి యాక్టు ని విజయవాడ వెస్ట్ డివిజన్ పరిధిలోని భవానిపురం పోలీస్ స్టేషన్ సస్పెక్ట్ షీటర్ పై మొట్టమొదటి సరిగా ప్రయోగించారు.వెస్ట్ డివిజన్, విజయవాడలో శాంతి భద్రతలకు,ప్రజలకు ముప్పు గా మారిన అక్రమ రవాణా, రహస్యకార్యకలాపాలను అడ్డుకోడానికి మరియు ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారంచేయబడిన చర్యల నిబంధనల విరుద్ధంగా ప్రవర్తిసున్న భవానిపురంక్త్రైమ్ సస్పెక్ట్ షీటర్ షేక్. అక్బర్ బాషాభవానిపురం క్రైమ్ సస్పెక్ట్ షీటర్ అక్బర్ బాషా పలు మార్లుగంజాయి కేసు లో అరెస్ట్ అయ్యి ఇటీ వల బెయిల్ మీద విడుదల అయ్యాడు. ఇతని పై గతంలో పలు దొంగతనం కేసు లు, గంజాయికేసు లు ఉన్నాయి. బెయిల్ పై రిలీజ్ అయినా అతని ప్రవర్తనలోఎటువంటి మార్పు లేకపోవడంతో పి ఐ టి ఎన్ డి పి ఎస్ యాక్టు 1988 ప్రకారంషేక్ అక్బర్ బాషాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అక్బర్ బాషా ను రాజమండ్రిసెంట్రల్ జైలు కు రిమాండ్ కి పంపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే అంత వరకు రిమాండ్ లోనే ఉంటాడని పోలీసులు తెలిపారు.

## క్రీడాకారులకు అల్పాహారం అందజేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)** పట్టణంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్ నందు కే డి సి ఏ మరియు బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంప్ లో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తద్వారా ఫిట్గా ఉంటూ మానసికంగా కూడా దృఢంగా ఉండే అవకాశం ఉందని ఉచిత క్రికెట్ క్యాంపు నిర్వహిస్తూ పిల్లల్లో క్రికెట్ నైపుణ్యం ప్రోత్సహిస్తున్న కే డి సి ఏ మరియు బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ నిమ్మల రాజేంద్రను ప్రత్యేకంగా అభినందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా జగ్గయ్యపేట పట్టణంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కోచింగ్ ను అందజేస్తూ ఎంతోమంది క్రీడాకారులను ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా ప్రతిక్షణం ప్రోత్సహిస్తున్న రాజేంద్ర కి జగ్గయ్యపేట పట్నం రుణపడి ఉంటుందని ఇప్పటికే మీ క్రీడాకారులు రాష్ట్రస్థాయి వరకు పోటీలో పాల్గొంటున్నారని భవిష్యత్తులో దేశ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నట్టు ఇక్కడ కావాల్సిన సదుపాయాలు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య దృష్టికి, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ మరియు ఎంపీ శ్రీ కేశినేని చిన్ని గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీవీ సుధీర్, మీసాల మనోజ్, గొల్లపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17 న శ్రీ అవధూత తపోవన్ ట్రస్టుకు చెందిన పొలం కౌలు కి బహిరంగ వేలం

**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈడుపుగల్లులోని అవధూత తపోవన్ ట్రస్ట్ కి చెందిన నాలుగు ఎకరాల, 54 సెంట్లు పొలాన్ని కౌలుకు ఇచ్చేందుకు ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఈవో విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలను పొందగోరేవారు ట్రస్ట్ కార్యాలయంలో సంప్రదించవలసినదిగా ఈవో విజ్ఞప్తి చేశారు.

### ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన

## కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను కలిశారు. కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్ కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. తనపై నమ్మకంతో కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు పెరిపి ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న), టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు పాల్గొన్నారు.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ హుండీలు ఆదాయం రూ 3 కోట్ల73 లక్షల 37 వేల 549 లు





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్లదేవస్థానం, ఇంద్రకీలాద్రి పై బుధవారం అమ్మవారి హుండీలు లెక్కింపు జరిగింది."హుండీ ఆదాయం వివరాలు" ఆలయం అధికారులు అధికారికంగా వెల్లడించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, మల్లేశ్వర మహా మండపం 6 వ అంతస్తులో నిర్వహించిన భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీ లెక్కింపు సందర్భంగా 23రోజులకు రూ.3,73,37,549/-(అక్షరాలా మూడు కోట్ల, డెబ్బయి మూడు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయలు )నగదు రూపంలో వచ్చాయని అధికారులు వెల్లడించారు. అంతే కాకుండా 420గ్రాముల బంగారం, 7కేజిల 20గ్రాముల వెండి రూపంలో లభించాయి.ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ వి. కె. శీనానాయక్ హుండీల లెక్కింపు కార్యక్రమం పర్యవేక్షించారు.దేవదాయ శాఖసిబ్బంది,వన్ టౌన్ పోలీసులు, ఎస్.పి.ఎఫ్ పోలీసుల సమక్షంలో హుండీల కార్యక్రమం నిర్వహించారు.

## పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకోవాలని ప్రార్థనలు





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని పశ్చిమ ప్రజలు,సుజనా చౌదరి అభిమానులు కోరుకుంటున్నారు. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దుర్భేశుల హుస్సేన్ ఆధ్వర్యంలో బుధవారం భవానిపురం కరకట్ట ప్రాంతం లోని జామియా మహాదుల్ అష్రఫ్ మదర్సా, మరియు మహమ్మదీయ మసీద్ లలో ప్రత్యేక దువా చేశారు. మౌలానా అష్రఫ్ అలీ, మహమ్మదీయ మసీద్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, నిజాముద్దీన్, ఉమర్ షరీఫ్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని అల్లాని వేడుకున్నారు. ఆయన ఆరోగ్యం బాగుండాలని వారు ఆకాంక్షించారు.

# కృష్ణా జిల్లా చరిత్ర చాటి చెప్పేలా మసులా బీచ్ ఫెస్ట్

**● బందరు ముఖచిత్రాన్ని మార్చేలా ఏర్పాట్లు ● నాలుగు రోజుల పాటు బీచ్ ఫెస్ట్ నిర్వహిస్తాం ● క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యం ● ఇదే స్ఫూర్తితో బందరును పర్యాటక కేంద్రంగా మారుస్తా ● బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేలా మసులా బీచ్ ఫెస్టివల్‌ను వినియోగించుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ పరిసరాల్లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్ట్ ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. జూన్ మొదటి వారంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్ట్ డైరెక్టర్ రమణతో ప్రత్యేకంగా చర్చించి.. మచిలీపట్నాన్ని గేట్ వే ఆఫ్ అమరావతి అనే నినాదం ప్రతిబింబించేలా ఆర్చ్ నిర్మించాలని సూచించారు. అదే సమయంలో కృష్ణా జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా స్థానిక ఉత్పత్తులైన పెడన కలంకారీ వస్త్రాలు, గోల్డ్ కవరింగ్ వర్క్‌తో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి కబడ్డీ, కయా కింగ్‌లో పాల్గొనేందుకే సుమారు 2 వేల మంది క్రీడాకారులు



వస్తున్నారని తెలిపారు. హెలికాప్టర్ రైడ్స్, పారా గ్లైడింగ్, స్కూబా డ్రైవింగ్, మోటార్ స్పోర్ట్స్ లాంటివి కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్యూజ్ మెంట్ పార్కులు, ఫ్లవర్ షో, మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు ద్వారా చిన్నారులకు ఉత్సాహవంతమైన కర్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానికంగా దొరికే ఆహార పదార్థాల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్టులు కూడా ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సినీ మ్యూజికల్ నైట్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రతినిధులు కూడా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అవకాశంగా తీసుకుని శాశ్వత నిర్మాణ పనులు కూడా చేపడుతామన్నారు. కేంద్రం నుండి స్వదేశీ దర్శన్ పథకం ద్వారా రూ.120 కోట్ల నిధులకు ప్రతిపాదనలు కూడా పంపించాం. తద్వారా మంగినపూడి బీచ్ పరిసరాల్లో రిసార్టులు, స్టార్ హెూటళ్ల నిర్మాణానికి అవకాశం లభిస్తుంద. గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నాన్ని మలిచేలా ఈ బీచ్ ఫెస్టివల్‌ను మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ వారికి అగ్గిపెట్టి లో పట్టు చీర సమర్పణ





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారికి చేనేత కార్మికులైన పలువురు భక్తులు అగ్గిపెట్టె లో పట్టు చీర సమర్పించారు.తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల వాస్తవ్యుడైన చేనేత కళాకారుడు (కార్మికుడు) నల్ల విజయ్ కుమార్ వారి తండ్రి నల్ల పరంధాములు వారసత్వానికి పునికి పుచ్చుకొని చేనేత కళారంగంలో అగ్గిపెట్టలో చీర, శాలువాను, కుట్టు లేకుండా లాల్చి పైజామా, మరియు జాతీయ జెండాను అంతేకాకుండా మూడు కొంగుల చీరను , ఊసరవెల్లిలా రంగులు మార్చే చీర , సుగంధ ద్రవ్యాల సువాసన వచ్చే చీర, దబ్బనంలో దూరిపోయే చీర, బంగారం, వెండి చీరలు రూపొందించిన అద్భుతమైన కళాకారుడు. ఈ చేనేత కుటుంబం ప్రతి రెండేళ్లకోసారి వారి ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ కనక దుర్గ అమ్మవారు ఆశీర్వచన కోసం రావడం ఆనవాయితీ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అగ్గిపెట్టె లో ఇమిడే పట్టు చీర తయారుచేసి అమ్మవారికి అందించడం జరిగింది. చీర బరువు100 గ్రాములు, దీని పొడవు ఐదున్నర మీటర్లు మరియు వెడల్పు 48 ఇంచులు. దీనిని పూర్తిగా పట్టు దారాలతో మరియు గోల్డ్ జరి వాడడం జరిగిందని, దీనిని తయారు చేయడానికి సమయం సుమారుగా ఐదు రోజులు పట్టిందని నల్ల విజయ్ కుమార్ తెలిపారు. ఇంతటి నైపుణ్యం కలిగిన ఆయన్నిఆలయకార్యనిర్వాహణాధికారి వి. కె.శీనానాయక్ వీరిని అభినందించి, అమ్మవారి ప్రసాదములను అందించారు.

## త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి

**● జూన్ 10 నాటికి సేఫ్టీ లైన్ కు తీసుకురావాలి ● అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశం ● పెండింగ్ పనుల పూర్తికి ప్రతిపాదనలు ● బుడమేరు వరద సముద్రంలో కలిసేలా డీపీఆర్**





**ఇబ్రహీంపట్నం, మే 14(వార్తా ప్రభ ప్రతినిధి):** బుడమేరు రిటైనింగ్ వాల్ జూన్ 10వ తేదీ నాటికి సేఫ్టీ లైన్ కు తీసుకు రావాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమే రుకు గండ్లు పడిన ప్రాంతంలో రూ.28 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కలిసి మంత్రి నిమ్మల బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో అత్యవసరంగా గండ్లు పూడ్చిన ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. సీజన్ ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేయాలని నిర్దేశించినట్లు తెలిపారు.

**పెండింగ్ పనులు పూర్తికి ప్రతిపాదనలు** బుడమేరు డైవర్షన్ ఛానల్ ను 37,500 క్యూసెక్కు లకు పెంచేలా, పెండింగ్ పనులు పూర్తి చేసేలా ప్రతి పాదనలు సిద్ధం చేశామన్నారు. బుడమేరు వరద ఎని కేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుంచి సముద్రం లో కలిసేలా డీపీఆర్ తయారీ దశలో ఉందని చెప్పారు.బుడమేరు ఓల్డ్ ఛానెల్ కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్ ను కూడా 20 వేల క్యూసెక్కుల సామ ర్థ్యంతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నామన్నారు. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద కేంద్ర సహకారంతో ముం దుకు వెళ్లేలా ప్రతిపాదనలు తయారు చేసినట్లు వివ రించారు. మున్సిపల్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖలను సమన్వయం చేసి ప్రతిపాదనలను ముఖ్య మంత్రి చంద్రబాబుకు అందజేస్తామని తెలిపారు.

**గండ్లను తక్షణమే పూడ్చించాలి** ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ పరిధిలో కథ ఏడాది సంబం ధించిన వరదల ఉధృతికి చాలా చోట్ల చెరువులు వాగులకు గండ్లు పడ్డాయని, వాటిని కూడా తక్షణమే పూడ్చించాలని మంత్రి నిమ్మలను కోరారు. గతంలో చేసిన పనులు కూడా నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన రావు (గాంధీ). జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వ రరావు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తుల సర్వే ప్రారంభం





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాజాగా జరిగిన స్ట్రీట్ వెడ్డింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా వీధి వ్యాపారస్తుల సర్వేను మంగళవారం నుండి నిర్వహిస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2018 సర్వే ప్రకారం నగరంలో 17,282 వీధి వ్యాపారస్తుల ఉన్నారని, 2025 వారిలో ఇంకా ఎంతమంది వీధి వ్యాపారస్తులుగా ఉంటున్నారు, వారు కాకుండా ఇంకా కొత్తవారు ఎవరైనా విధుల్లో వ్యాపారం చేస్తున్నారా వంటి అంశాలను 286 సచివాలయాల పరిధిలో ఉన్న 286 వెల్ఫేర్ సెక్రటరీస్ ఎన్యూమరేటర్స్ గా, ఆరు సూపర్వైజర్ల ఆధ్వర్యంలో, 3 జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో సర్వే ను వెండర్ కనెక్టర్ యాప్ ద్వారా చేస్తున్నారని తెలిపారు.వివిధ వీధి వ్యాపారస్తుల అసోసియేషన్ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, ఆర్పీలకు, డ్వాక్రా సంఘాలకు, వీధి వ్యాపారస్తుల సర్వే గురించి సమాచారం అందించారని, నగర పరిధిలో గల అన్ని వీధి వ్యాపారస్తుల సర్వే ముగిసిన తదుపరి గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా వీధి వ్యాపారస్తులకు 45 అంశాలతో కూడిన నివేదికను సేకరిస్తారని, వారికి వారి కుటుంబ సభ్యులకు విధి వ్యాపారంతోనే జీవనోపాధి ఉందన్న ధ్రువీకరణ పత్రం సర్వేలో భాగమని తెలిపారు. తద్వారా అసలైన వీధి వ్యాపారస్తులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సర్వేను త్వరలోనే పూర్తి చేసి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి వ్యాపారస్తులు ఎంతమంది ఉన్నారో తెలుసుకొని వరిలో ఎంతమందికి గుర్తింపు కార్డులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి గుర్తింపు కార్డులు రావాల్సిన ఉన్నాయి, వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి లేనివారికి గుర్తింపు కార్డులను కల్పిస్తామని తెలిపారు.

## నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించండి





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించాలని చీఫ్ సిటీ ప్లానర్స్ సంజయ్ రత్నకుమార్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అదేశాల మేరకు బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్ నందు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ పట్టణ ప్రణాళిక సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రెటరీ దగ్గర నుండి అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరకు ఫీల్డ్ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఫీల్డ్ లో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మాస్టర్ ప్లాన్ ప్రకారం గా విధులు నిర్వహించాలని, నిర్మాణం జరుగుతున్న ప్రతి భవనానికి కచ్చితంగా గ్రీన్ మ్యాట్ ఉండాలని, కన్స్ట్రక్షన్ అండ్ డెమోలేషన్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, సెంట్రల్ మీడియన్లో మెయిన్ రోడ్లలో ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు ఏమన్నా ఉన్నచో వెంటనే తొలగించాలని అన్నారు. తాజాగా నిర్వహించిన టౌన్ వెండింగ్ కమిటీ లో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ వీధి వ్యాపారస్తులకు, వీధి వ్యాపారస్తుల చట్టం ప్రకారం ఉన్న రెడ్ జోన్, యంబర్ జోన్, గ్రీన్ జోన్లను గుర్తించేందుకు పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి విజయవాడ నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మోహన్ బాబు, రాంబాబు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై అవగాహన




**జగ్గయ్యపేట మే 14 (వార్తప్రభ)**పట్టణం లోని మార్కెట్ నందు వీధి నాటకం ద్వారా హెచ్ఐవి. ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశములు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో కళాభారతి ప్రసాద్ బాబు వారి కళాబృందంతో వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వీధి నాటకం ద్వారా హెచ్ఐవి . ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజం లో కలిసి జీవించాలి హెచ్ఐవి. ఎయిడ్స్ టీబీ. వ్యాధి. గురించి సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి కండోమ్ యొక్క ఉపయోగం గురించి. హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ గురించి 2017 కళా భారతి ప్రసాద్ బాబు కళా బృందం వారు చక్కగా అవగాహన కలిగించారు . ఈ కార్యక్రమంలో కేవీఎంఎస్-పియు.పిడి షిబా . మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది .

## అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం




ప్రతి ఏట మే 15న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం' నిర్వహిస్తారు. నేటికాలంలో సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న ఈ నేపథ్యంలో కుటుంబాల విలువలను తెలియజేయడం కోసం ఈ కుటుంబ దినోత్సవం నిర్వహించబడుతుంది.గతంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడంలేదు. ఈ పరిణామం వల్ల ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో మహిళలపై పనిభారం పెరిగి వారి ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే దుష్పరిణామాలు గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడంకోసం 1993, మే 15న అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం ప్రారంభించింది.

## శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో శ్రీ శృంగేరి విరూపాక్ష పీఠాధిపతులు



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై బుధవారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం (అనంతపురం)పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శ్రీవిద్యా నృసింహ భారతీ మహాస్వామి వారు దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయకార్యనిర్వాహణాధికారి వి. కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద... ఆశీర్వచనం,చిత్రపటం ప్రసాదములను అందించారు.

## మిరియం గురవయ్యను పరామర్శించిన దారపనేని బ్రదర్స్



**కనిగిరి మే 14 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మిరియం గురవయ్య ఇటీవల గుండెపోటు వ్యాధితో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివచ్చారు. బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు మిరియం గురవయ్యను పరామర్శించి సోదరుడు మిరియం సుబ్బరాయుడును యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారపనేని చంద్రశేఖర్ గురవయ్యతో ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. నాగినేని రమేష్ బాబు, చెనికల చిన మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, కొండయ్య (కరణం ) మానం మల్లికార్జునరావు, ధనియాల తిరుపతయ్య మిరియం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు సురక్ష జల ప్రసాదం పంపిణీ





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైశ్రీ దుర్గా మల్లేశ్వరుల సన్నిధిలో భక్తులకు సురక్షిత మంచి నీరు అందించేందుకు దివీస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ వారు ముందుకు వచ్చి జల ప్రసాదకేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని,సామాజిక సేవలో దైవత్వం ఇమిడిఉందని,భక్తులకు చేసే సేవ భగవంతునికి చేసినట్లేనని ఆలయకార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ అన్నారు.బుధవారం ఉదయం ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్, దుర్గాఘాట్ లలోదివీస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్షిత మంచి నీరు (జల ప్రసాదం)కేంద్రాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు, సామాజిక సంస్థలు, కార్పొరేట్ సంస్థలు భక్తుల సేవలో పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు మంచి నీరు అందించారు.ఈ కార్యక్రమం లో దివీస్ సంస్థ ప్రతినిధులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కోటేశ్వరరావు, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన భాష్యం సుబ్బారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కైకలూరు మే 14 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,ఈ రోజు ఉదయం కైకలూరు మండలం,పల్లెవాడ లో బాష్యం సుబ్బారావు,ఇటీవల అస్వస్థతకు గురి కాగా,వారి స్వగృహమునకు వెల్లి వారిని పరామర్శించారు.వీరితో పాటు కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, పంజా రామారావు,సమయం రామాంజనేయులు(అంజి),కన్నా రమేష్,పంజా నాగు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## రహదారి సుందరీకరణ పనులు వేగవంతం చేయండి : యార్లగడ్డ



**విజయవాడ ,మే 14 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి డివైడర్, పుట్ పాత్ ల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సుందరికరణ పనుల ప్రగతి పై విజయవాడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బుధవారం మధ్యాహ్నం సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ అమరావతి రాకపోకలు సాగించేందుకు అందుబాటులో ఉన్న ఏకైక విమానాశ్రయం గన్నవరం కావటంతో తరచూ పారిశ్రామికవేత్తలు, విఐపిలు వస్తున్నందున సుందరికరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. డివైడర్ పై మొక్కలు లేని చోట మొక్కలు నాటాలని, పుట్ పాత్ లపై కుండీలు ఏర్పాటు చేసి వాటిలో మొక్కలు పెట్టాలని సూచించారు. డివైడర్ లకు ఆకర్షణీయమైన రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎన్ టి ఆర్ జిల్లా డిపివో, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల పంపిణీ

● రాష్ట్ర మత్యకార వికాస విభాగ కార్యదర్శి యుగంధర్ రావుకు సభ్యత్వ కార్డు అందించిన సునీత



**కోడూరు,మే 14 (వార్తాప్రభ) :** బుధవారం నాడు కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల నేతల సమక్షంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్యకార వికాస విభాగ కార్యదర్శి లంకే యు గంధర్ రావు సభ్యత్వ కార్డును జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పట్నాధ్యక్షులు కోట రాంబాబు, జరుగు ఆదినారాయణ, ఎంపీటీసీ లంకే భాస్కరరావు,పూత బోయన కరుణ్ కుమార్, కాగిత రామారావు, ముద్దినేని చంద్రావు, బచ్చు వెంకటేష్ అప్పికట్ల వినోద్,కడవకొల్లు రంగా, బెల్లంకొండ సుబ్బయ్య,, మల్ల వెంకటేశ్వరరావు,కొప్పనాతి అంజి, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 2019-2022 ఏడాదిల బడ్జెట్ ఎస్టిమేట్స్ పై అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ సమీక్ష



**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన వ్యవస్థ అంచనాల కమిటీ అధ్యక్షులు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన ఎస్టిమేట్స్ కమిటీ బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్లో సమావేశమై 2019 నుండి 2022 వరకూ మూడేళ్ళ కాలంలో పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించింది. ఈసమావేశంలో రాష్ట్ర శాసన వ్యవస్థ అంచనాల కమిటీ సభ్యులు అఖిలప్రియ, డా.పార్ధసారధి, మద్దిపాటి వెంకటరాజు, నిమ్మక జయకృష్ణ, కందుల నారాయణ రెడ్డి, పాసిం సునీల్ కుమార్, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడలో కాశ్మీర్ ఆపిల్ పండ్ల మొక్కలు



**కాకినాడ,మే 14 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో కాశ్మీర్ ఆపిల్ కాయలతో కూడిన చెట్లు పలువురును ఆకర్షించాయి. కాశ్మీర్ అందాలతో కొండ కోనలు, లోయలు, మంచు, నీరు వంటి సెట్టింగ్లతో ఏర్పాటు చేసిన కాశ్మీర్ ఎగ్జిబిషన్ పలువురిని ఆకర్షించింది. బుధవారం సాయంత్రం కాకినాడ జేఎన్టీయూ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో ఈ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఎగ్జిబిషన్ సందర్శించిన వీక్షకులు కాశ్మీర్ మాదిరిగా ఏర్పాటు చేసిన ఈ ఆకర్షణలు చూసి ఆనందోత్సవంలో తేలియాడుతున్నారు. సాయంత్రం 4:00 నుంచి రాత్రి 11:00 వరకు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ను గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జి ప్రారంభించగా టీడీపీ కాకినాడ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు దవులూరి భద్రరావు, ఎం రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయిదుగురు బాలురు మృతిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి

**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** ఈత కోసం చెరువులు దిగి అయిదుగురు బాలురు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో చెరువులో ఈతకు దిగి తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్, తరుణ్ యాదవ్ మృత్యువాతపడడంపై మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సెలవులకు వచ్చిన బాలురు ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి సానుభూతి వ్యక్తంచేశారు. బాలుర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

## ఘనంగా రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు

● పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన యలవర్తి సేన సభ్యులు.. పుట్టినరోజు కేక్ కట్ చేసిన ఏపీ.ఎస్.డబ్ల్యు.సి చైర్మన్ రావి, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు లు.. వృద్ధులకు చీరలు పంపిణీ చేసి సత్కరించిన యలవర్తి కుటుంబ సభ్యులు..







**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మరియు యలవర్తి సేన ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ 60వ పుట్టినరోజు కార్యక్రమాలు గుడివాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ ను ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కూటమి నేతలతో కలిసి కట్ చేశారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, కూటమీ నాయకులు మంత్రి పయ్యావులకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నినాదాలు చేశారు. అనంతరం యలవర్తి శ్రీనివాసరావు మరియు యలవర్తి సేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో వందమంది పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1983 నుండి టిడిపిలో ఉంటూ అనేక సేవలు అందించిన నిబద్ధత గల మంచి వ్యక్తి మంత్రి కేశవ్ అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని రావి ఆకాంక్షించారు. యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నాటి నుంచి అలుపెరగని పోరాట యోధుడిగా ప్రతిపక్షాల గుండెల్లో నిద్రపోతూ ప్రజల పక్షాన ఆయన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు చేదోడు వాదోడుగా ఉంటూ, మంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లడంలో భాగస్వామ్యం అవుతున్న కేశవ్ కు గుడివాడ ప్రజల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తున్నానన్నారు. తరువాత నెహ్రూ సెంటర్లో వేసవి మజ్జిగ పంపిణీ శిబిరం ప్రారంభించి బాటసారులకు మజ్జిగ అందించి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని రోగులకు పండ్లు మరియు పౌష్టికాహారం పంపిణీ చేశారు. బైపాస్ రోడ్డులోని మమతా వృద్ధులాశ్రమంలోని వృద్ధులకు యలవర్తి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో చీరెలు అందించి, మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, బిజెపి కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు గుత్తా చంటి, వసంతవాడ దుర్గారావు, శొంటి రామకృష్ణ, మిక్కిలినేని రమేష్, వడ్డాది నాగరాజు, షేక్ ఇబ్రహీం, యార్లగడ్డ సుధారాణి, తూము పద్మజ, కొల్లి రమ్య, రెడ్డి అప్పారావు, ఆర్నేపల్లి పాండు, గొర్ల శ్రీలక్ష్మి, యలవర్తి సేన సభ్యులు, పలువురు టిడిపి నాయకులు మరియు యలవర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చివరి ఉపిరి ఉన్నంత కాలం వైసిపిలోనే ఉంటా..

● వైసిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబూ

2029లో జరిగే ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నానిను, ముఖ్యమంత్రిగా సీఎం జగన్ విజయం సాధించేలా కృషి చేస్తాను. మార్ఫింగ్ చేసిన నా వీడియోను పోస్ట్ చేశారు. అధికారం శాశ్వతం కాదు, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి అంతకంతకు చెల్లిస్తాను.



**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** చివరి ఉపిరి ఉన్నంత కాలం వైసిపిలోనే ఉంటానని ఆపార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం (అబూ) అన్నారు. బుధవారం స్థానిక పెద్ద వీధిలోని ఆయన స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేను రాజకీయాలనుండి తప్పుకుంటున్నట్లు సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో నిన్న జరిగిన ప్రచారాన్ని ఖండించారు. గత ఏడాది మాట్లాడిన వీడియోలను ఎడిటింగ్ చేసి వారికి కావల్సిన విధంగా మార్చుకుని నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఎన్నికల రిజల్ట్ తర్వాత అరాచక శక్తులుగా మారి వైసీపీ నాయకులను చిత్ర హింసలకు గురిచేశారు. వారిలో నేను కూడా బాధితుడినే, నన్ను నా కుటుంబాన్ని తీవ్రంగా వేధించారు. ఫోన్లు చేసి వేదింపులకు గురిచేయడం, తన ఇంటి వద్ద మద్యం సేవిస్తూ న్యూసెన్స్ చేస్తూ కొందరు టిడిపి వ్యక్తులు అల్లరి చేశారు. వారి అల్లరికి అనారోగ్యంతో ఉన్న నా తల్లి దండ్రులు భయభ్రాంతులకు గురి అయ్యారు. వారి అనారోగ్య పరిస్థితులు దృష్ట్యా నా కష్టాన్ని ఒక టిడిపి నాయకుడి వద్దకు తీసుకువెళ్లి ఇది సరైన పద్ధతి కాదు అని చెప్పాను. నన్ను వదిలేయాలి అంటే ఎమ్మెల్యే రాముకు క్షమాపణ చెప్పాలి అని ఆ టిడిపి నాయకుడు షరతు పెట్టారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ,వారి అరాచకం అల్లరి, బ్లాక్ మెయిలింగ్ కు భయపడి సెప్టెంబర్ నెలలో నేను మీడియాతో మాట్లాడాను. తర్వాత రోజు నా తండ్రి కాలం చేయడంతో, నా ప్రెస్ మీట్ ప్రసారం కాలేదు. టిడిపి వాళ్ళు నన్ను పెట్టిన ఇబ్బందులను తెలుసుకొని మాజీ మంత్రి కొడాలి నాని, వైసిపి నాయకుడు శశిభూషణ్ నాకు ధైర్యం చెప్పి, జిల్లా మైనార్టీ సెల్ పదవి ఇచ్చారు. నన్ను విమర్శిస్తే పదవులు ఇస్తామని చెప్పి కొందరు చోటామోటా నాయకులను నా మీదకు ఉసిగొలుపు వ్యక్తిగత దాడులు చేస్తున్నారు. రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి అప్పటి వీడియోలను ఇప్పుడు వదిలారు. ఇలాంటి అరాచకాలకు ముగింపు పలకాలని ఎమ్మెల్యే రాముకు అబూ విజ్ఞప్తి చేసారు.

## ప్రజలకు ఉపయుక్తం పోర్టబుల్ గ్యాస్ క్రిమేటర్ -మున్సిపల్ కమీషనరు మనోహర్..





**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ అనుబంధ సంస్థ అయిన రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వైకుంఠ ప్రస్థానంలో, ఇటీవల కోల్ ఇండియా వారి సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేయబడిన పోర్టబుల్ గ్యాస్ క్రిమేటర్ను మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ భవన్లో ఏర్పాటు చేయబడిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారిచే ఏర్పాటు చేయబడిన గ్యాస్ బేస్డ్ పోర్టబుల్ క్రిమేటరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తక్కువ ఖర్చుతో దహని సంస్కారాలు పూర్తి చేయవచ్చని, అవసరమైన ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర మునిసిపాలిటీలలో కూడా ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేయమని సూచిస్తానని కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షులు జి. బాబు శ్రీకర్, కార్యదర్శి వి. రామకృష్ణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్. రాజశేఖర్, కార్యదర్శి జి. కిరణ్ బాబు పూర్వాధ్యక్షులు పి. చంద్రశేఖర రావు, వై. రెడ్డియ్యాచౌదరి, పొన్నూరు రామకృష్ణ, ఎ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, సి. సూర్య చంద్రరావు, బి.శంకరరావు, డాక్టర్ మలిరెడ్డి రవి, సభ్యులు జె. ఉమా మహేశ్వరరావు, వై. నాగేశ్వరరావు, ఎ. మహదేవ దేశాయ్, డాక్టర్ ఎమ్. అజయ్ రాజ్, బి. జ్యోతీశ్వరరావు కె. శ్రీనివాస్, వాకర్స్ క్లబ్ సభ్యులు సిహెచ్. మల్లిక్, ఎం. వీర శేఖర్, మానవతా క్లబ్ సభ్యులు దండమూడి సీతారామస్వామి, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు రూప్ చంద్ జైన్, పద్మనాభ ఎంటర్ప్రైజెస్ అధినేత రమణయ్య నాయుడు, వాకర్స్ క్లబ్ సభ్యులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భారత్ వికాస్ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

-భక్తులకు భారీ అన్నదానం





**యర్రబాలెం,మే 14 (వార్తాప్రభ) :** మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతక ముందు ఉదయం ఐదు గంటలకు శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి సుప్రభాతం, మంగళవాద్యయుత దేవోత్థాపన, విష్వక్సేనారాధనం, పుణ్యాహం, ప్రాతస్సవనం, రత్నన్యాస, దాతున్యాస, యంత్ర స్థాపన పూజలు నిర్వహించారు. ఉదయం 6:40లకు శ్రీ స్వామి వారు ద్వారా పాలక, ఒంటె వాహన, జీవ, ధ్వజ, విమాన శిఖరాది పీఠారోహణం, పీఠ బంధనం, కళాన్యాసం, ప్రధమార్చన మహర్షి వేదన, దృష్టి కుంభం, ధేను దర్శనం, కన్యా బ్రహ్మణ నవధ్యాన దర్శనం, శ్రీ స్వామివారి దివ్య మంగళ విగ్రహ దర్శనం, ఆచార్య సన్మానం, మహా పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు తో పాటు పలువురు కూటమి నేతలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## భారత దేశ క్షేమము, శాంతి కొరకు ప్రార్దనలు చేసిన ఎపి పిపిఎఫ్ గుడివాడ దైవ సేవకులు





**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ దైవసేవకుల ఆధ్వర్యంలో రెవ.డాక్టర్ నేలపాటి సామ్యేలు సహకారంతో కారుణ్యా మినిస్ట్రీస్ చర్చిలో భారతదేశంలో శాంతి సమాధానం,క్షేమం కొరకు,దేశ నాయకులు క్షేమం కొరకు,యద్దవాతావరణంలో ప్రజలు,సైనికుల క్షేమం కొరకు భారమైన ప్రార్దనలు నిర్వహించారు. యద్ద వాతవరణం లేకుండా ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆశించారు. డాక్టర్ నేలపాటి సామ్యేలు మాట్లాడుతూ దేవుని పేరు పెట్టబడిన ప్రజలు పవిత్రంగా ఉండి ప్రార్దనలు చేస్తే దేశానికి క్షేమం ఉంటుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్.డాక్టర్ జి.శ్యాంబాబు అధ్యక్షత వహించగా పలువురు పాస్టర్లు దేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.కార్యక్రమంలో పాస్టర్స్ బి.సునీల్ కుమార్,జి.యేహెజ్కేలు, సత్యం,ఏలీషా,నోవహు, వరప్రసాద్,చంద్రపాల్, ప్రసన్నకుమార్, మేరిష్ బాబు,రిటైర్డ్ మేజర్ విలియం, పరంజ్యోతి, సత్యకుమార్ పట్టణంలో అనేకమంది సేవకులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యాపారి విధిగా తూనిక యంత్రాలకు సీళ్లు వేయించుకోవాలి

-కృష్ణాజిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ రాజేంద్రప్రసాద్



**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** ప్రపంచ తూనికలు కొలతల దినోత్సవం వారోత్సవం సందర్భంగా స్థానిక బులియన్ & పాన్ బ్రోకర్స్ వ్యాపారస్తులకు స్థానిక జైన్ మందిరం నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణాజిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ టి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సభ్యులు ఎవరైనా ప్రతి సంవత్సరం సిఖా వేయించుకోవాలి, బంగారంనకు 1 మిగ్రా వెండికి 10 మిగ్రా వేరియషన్ మించకుండా కాటాలు చూసుకొనవలెను. సభ్యులు వీటి విషయాలు అతిక్రమించిన ఎడల చట్ట బద్ధముగా చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు. సభ్యులు అందరు ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్ వాడుతున్నారో లేదా గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఎన్. ఈశ్వరరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ షా కీర్తి కుమార్ జీవావత్, సభ్యులు భోగాది నాగ మల్లేశ్వరరావు, ఘంటసాల అరవింద్, అసోయేషన్ మరియు గుడివాడ తూనికలు కొలతలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంమైన జాబ్ మేళా..

● 475 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 183 మంది ఉద్యోగాలకు ఎంపిక మరియు 74 మంది పై స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపిక..




**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను బుధవారం స్థానిక ఏఎన్నార్ కాలేజీ నందు జాబ్ మేళా నిర్వహించినట్లు ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఏపిఎస్ఎస్డిసి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా॥ పి. నరేష్ కుమార్ లు సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, సిఎంఆర్ షాపింగ్ మాల్, ప్రాంప్ట్ పర్సోన్నెల్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో, 475 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 183 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మరియు 74 మంది పై స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ పి.జె.ఎస్.కుమార్, ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, ట్రెజరర్ కృష్ణ ప్రసాద్, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ తుర్లపాటి మధు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.నాగేంద్ర కుమార్, ఎన్సిఎస్ వైపి జయరాజు, ఏపిఎస్ఎస్డిసి సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కావ్య, రాహుల్, రాజేష్, చంద్రశేఖర్, సుజిత్, ప్రశాంత్ కుమార్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ నాయకులు సుమన్ జన్మదిన వేడుక..





**హైదరాబాద్, మే 14 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బిసి యువజన నాయకుడు ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు కోంటు సుమన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. విద్యానగర్ బిసి భవన్ లో ఆర్ కృష్ణయ్య మరియు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకం. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సుమన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఆర్ కృష్ణన్న శాలువాతో సత్కరించి ఆశీర్వదిస్తూ పది కాలాలపాటు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సమాజంలో మంచి పేరు తెచ్చుకొని వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అన్న రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులైన ఆర్.కృష్ణయ్య ద్వారా ఆశీర్వాదాలు పొందడం గొప్పగా భావిస్తూ ప్రసంగించడం జరిగింది. సుమన్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతకాలని సమాజం కోసం పనిచేయాలని ముఖ్యంగా బీసీలకు నాన్నగారితోపాటు సేవ చేయాలని సామాజిక న్యాయం కోసం పేద ప్రజలకు అందుబాటులో అండగా ఉంటూ తన ధర్మంని నిర్వర్తించాలని సహాయపడాలని బేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తన సందేశంలో సుమన్ యువజన సంఘం అధ్యక్షులు యువతను ప్రోత్సహిస్తూ తన యొక్క ఉనికిని చాటుకుంటూ సమాజ సేవ ముఖ్యంగా పేదలకు సేవ చేయాలని కోరడం జరిగింది సుమన్ ఆయురారోగ్యాలతో సంతోషంగా నూరేళ్లపాటు జీవించాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణమోహన్, సిద్ధార్థ ముదిరాజ్, శ్రీనివాస్ పటేల్ అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ ఆరు రాష్ట్రాల కాంగ్రెస్ ఇంచార్జ్ అంబర్ పేట ఆఫీసులో సుమన్ పేరుతో కేక్ కట్ చేయడం జరిగింది హాజరైన బేరీ రామచంద్ర యాదవ్, శ్రీకృష్ణమోహన్, ఆర్కే సాయన్న ముదిరాజ్, సిద్ధార్థ ముదిరాజ్, శీను పటేల్ అందరికి శాలువాలతో సత్కరించడం జరిగింది సుమన్ కి సన్మానం చేసి కేక్ కట్ చేసి నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది అంబర్ పేట శ్రీనన్న ఆశీర్వదించిన తర్వాత సుమన్ సంతోషంగా తన జన్మదినాన్ని పురస్కరించుకొని అందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ తన అంబర్ పేట కార్యాలయంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ముఖ్యంగా కృష్ణ యాదవ్ సుమన్ ఉద్దేశించి ఆయురారోగ్యాలతో అమ్మ నాన్నలకు సేవ చేస్తూ పేదలకు సమాజంలో సహాయపడుతూ మంచి పేరు తెచ్చుకొని జీవించాలని ఆశీర్వదించారు. హైదరాబాదు నుండి కాంటెస్ట్ పార్లమెంట్ సభ్యులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ తన ఆఫీసులో సుమన్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ముఖ్యంగా శ్రీనివాస్ యాదవ్ కొంటూ సుమన్ ను ఆశీర్వదిస్తూ నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా బ్రతకాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.

# తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు

● విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ ● ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు ● తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి ● ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ



**విజయవాడ,మే 14 (వార్తాప్రభ) :** దివంగత ముఖ్యమంత్రి ఎన్.టీ. రామారావు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు బియ్యం అందుబాటులోకి వచ్చాయని, అంతకుముందు చాలా ప్రాంతాల్లో ప్రజలు జొన్నలు, రాగులు వంటి వాటినే ప్రధాన ఆహారంగా తీసుకునేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాటి పరిస్థితులను వివరించారు. "కొన్ని ప్రాంతాల్లో రాగి, మరికొన్ని ప్రాంతాల్లో జొన్నలు తినేవాళ్లు. కానీ, మన నాయకుడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడంతో అందరికీ అన్నం తినే అవకాశం లభించింది. కరవు ప్రాంతాల్లో కూడా అప్పుడప్పుడే అన్నం తినడం ప్రారంభించారు" అని ఆయన తెలిపారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, బియ్యం అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "మనిషి ఆరోగ్యం మనం తినే తిండి, మన అలవాట్లు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ప్రొటీన్స్ అధికంగా ఉండే చికెన్, చేపలు, గుడ్లు వంటి ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోంది. గుడ్ల వినియోగం తగ్గించిన కొందరు మిత్రులు చెబుతున్నారు, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నేను కూడా ఉదయం అల్పాహారంగా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుంటాను, నా జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నాను" అని ఆయన వివరించారు. ప్రొటీన్‌తో పాటు, సమతుల ఆహారం కోసం సిరిధాన్యాల (మిల్లెట్స్), పండ్లు, కూరగాయల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్పుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యానవన పంటలకు (హార్టికల్చర్) ప్రాధాన్యత పెరిగిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

● ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు

● కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



**మంగళగిరి,మే 14 (వార్తాప్రభ) :** కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామి పనుల లక్ష్యాల సాదనలో నిర్లక్ష్యాన్ని సహించను..

● లక్ష్యాల సాదనలో వెనుకబడితే చర్యలు తప్పవు.. ● ఉపాధి హామీలో ఉద్యాన పంటల పనులకు ప్రాధాన్యతనివ్వండి.. ● శ్రామికులకు కనీస వేతనం రూ.307 కల్పించాలి.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**విజయవాడ, మే 14 (వార్తాప్రభ) :** జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా శ్రామికులకు 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లక్ష్య సాధనలో నిర్లక్ష్యాన్ని సహించనని, పనుల నిర్వహణలో వెనుకబడితే చర్యలు తప్పవని, శ్రామికులకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లాలో చేపడుతున్న పనుల ప్రగతి పై బుధవారం నీటి యాజమాన్య సంస్థ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, మండలాభివృద్ధి అధికారులు, పంచాయితీరాజ్ రూరల్ డవలప్‌మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా శ్రామికులకు పని కల్పించి వారికి ఆర్థిక ఊతం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చడంలో ఎటువంటి ఆలసత్వం వహించిన సహించేది లేదన్నారు. ఈ ఏడాది శ్రామికులకు 80 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 13.40 లక్షల పని దినాలను మాత్రమే కల్పించడం పట్ల ఆసంతృప్తిని వ్యక్తం చేస్తున్నానన్నారు. ఋతుపవనాల అగమనం ప్రభావం వల్ల త్వరలో వర్షాలు పడతాయని వాతావారణ శాఖ సూచనల నేపథ్యంలో పనులను మరింత వేగవంతం చేసి లక్ష్య సాదన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, చందర్లపాడు, రెడ్డిగూడెం విసన్నపేట, ఏ కొండూరు మండలాలలో లక్ష సాదన ఆశించిన స్థాయిలో లేదని ఆయా మండలాల అధికారులు మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలనే లక్ష్యంగా నిర్ధేశించామని, ఇప్పటివరకు 572 కుంటలు పూర్తి చేయడం జరిగిందని, వివిధ దశలలో ఉన్న 2,012 పంట కుంటల నిర్మాణాలను రానున్న జూన్ నాటికి నూరు శాతం పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామి పనులలో ఉద్యాన పంటల పనులకు ఆర్థిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉద్యాన పంటల సాగుకు కనీసం 20 ఎకరాలను గుర్తించి మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలను పండిరచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 4 వేల ఎకరాలలో ఉద్యాన పంటలను చేపట్టాలన్న లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1200 ఎకరాలు గుర్తించడం జరిగిందని మిగిలిన భూమిని గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలను చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలని ఉపాధి హామి పనుల ద్వారా ఉచితంగా రైతులు ఉద్యాన పంటల సాగును చేపట్టవచ్చునన్న సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని రైతులు ముందుకు వస్తే ఉపాధి హామి పనుల ద్వారా మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం నుండి మొక్కలు నాటి సంరక్షించేందుకు పని దినాలను కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సరాసరి 294 రూపాలయ మాత్రమే శ్రామికులకు లభిస్తుందని చేపట్టబోయే పనుల ద్వారా ప్రభుత్వం నిర్ధేశించిన 307 రూపాయల దినశరి వేతనం తప్పనిసరిగా లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండు వేసవిని దృష్టిలో పెట్టుకుని వేకువజామునే పనులు మొదలు పెట్టి 10 గంటల సమయానికి పనులను నిలిపి వేయాలన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో శ్రామికులకు వేసవి షేడ్‌లను, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. రాము, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి. బాలాజీ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డియంఎఫ్ విజయకుమారి, మండలాభివృద్ధి అధికారులు, ఉపాధి హామి, ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 21న విశాఖపట్నంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- హాజరుకానున్న ప్రధాని- ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



**విజయవాడ,మే 14 (వార్తాప్రభ) :** జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈవేడుకులకుప్రధాన మంత్రి నరేంద్ర మోడి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబంధిత శాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు.ప్రధానమంత్రి మోడి సూచనలతో 2014 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించగా 2015 జూన్ 21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని మోడి చేతుల మీదుగా ప్రారంభించగా ఒకే వేదికపై 35,985 మంది యోగాసనాలు చేసి రెండు గిన్నిస్ రికార్డులు సాధించడం జరిగింది.ఇప్పటి వరకు 10 అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహించుకోవడమైంది.మే 2న ప్రధాని అమరావతికి వచ్చినపుడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖపట్నంలో నిర్వహించాలని ఆ వేడుకలకు తాను హాజరవుతానని సభా వేదిక నుండి ప్రకటించారు. అందుకు అనుగుణంగా జూన్ 21న విశాఖలో “%శీస్త్రు టశీతీ రాఅవ ఝుఖతీష్త్ర,రాఅవ ఎముశ్రీష్ట్ర%” అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయనుంది. ఈ ఏడాది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన తెచ్చేందుకు ఇప్పటికే మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా గత మార్చి 13 నుండి జూన్ 21 వరకు 100 రోజుల్లో 100 నగరాల్లో 100 ఆర్గనైజేషన్ల పేరిట గ్లోబల్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం “యోగాంధ్ర-2025” నినాదంతో ప్రజల్లో యోగాపట్ల అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈశా ఫౌండేషన్,యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, వివిధ విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల భాగస్వామ్యంతో సుమారు 2లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 29వ తేదీ నుండి 4 వారాల నాలుగు అంచల ప్రచార కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనుంది. ఈనెల 29వ తేదీ నుండి మొదటి వారం రోజులు అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయిలో యోగా అవగాహన ప్రచార కార్యక్రమాలు,జూన్ 5వ తేదీ నుండి వారం రోజుల పాటు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలోను, జూన్ 12 నుండి వారం రోజుల పాటు గ్రామ స్థాయిలోను,జూన్ 17 నుండి విద్యా సంస్థల స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానుద్ మాట్లాడుతూ విశాఖలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఒదని అన్నారు.

# విమ్స్‌లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి 29న వాకిన్ రిక్రూట్మెంట్

**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలోని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో వివిధ స్పెషాలిటీల్లో 28 మంది డాక్టర్ల నియామకానికిగాను ఈనెల 29న వాకిన్ రిక్రూట్మెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు(ఎపిఎంయస్‌ఆర్‌బి) మెంబర్ సెక్రటరీ ఎమ్వీ శశికళ నేడొక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసే ఈ పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, నిబంధనల వంటి పూర్తి వివరాల కోసం http://apmsrb.ap.gov.in/msrb/. మరియు http://dme.ap.nic.in వెబ్సైట్లను చూడాలని సూచించారు. ఎం.సిహెచ్-న్యూరో సర్జరీలో 3, ఎం.డి/డిఎన్‌బి-అనస్థీషియాలో 10, హాస్పిట్ అడ్మినిస్ట్రేషన్ (మెడికల్)లో 3, డిఎం-కార్డియాలజీ, డిఎం/డిఎన్‌బి(జనరల్ మెడిసిన్), డిఎం/డిఎన్‌బి-ఎమెర్జెన్సీ మెడిసిన్ మరియు డిఎం క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగాల్లో రెండేసి, డిఎం-గ్యాస్ట్రోఎంటాలజీ, ఎం.సిహెచ్-సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, డిఎం-ఎండోక్రైనాలజీ, డిఎం/డిఎన్‌బి ఆర్థోపెడిక్స్, ఎండి/డిఎన్‌బి పల్మనాలజీలో ఒక్కక్కటి చొప్పున స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టుల్ని భర్తీ చేస్తామని ఆమె తెలిపారు. విశాఖపట్నంలోని హనుమంతవాకలో ఉన్న విమ్స్‌లో ఈనెల 29న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు వాకిన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు

- మంత్రి సవిత

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుచేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత దుస్తులకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఓ నిర్ణయం తీసుకోనున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత దుస్తులు తప్పనిసరిగా ధరించేలా రెండు ప్రభుత్వాలు త్వరలో ఓ పిలుపునివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి నిధులు కేటాయింపు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీ చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్స్ శాల మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ వీవర్స్ శాలలు ఏర్పాటు చేసి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్నారు.

**నేతన్నలకు జగన్ మోసం..** 2019-24 మధ్య నేతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం నేతన్న నేస్తం పథకం మాత్రమే అమలు చేశారన్నారు. ఈ పథకం అమలులో కూడా వైసీపీకి అనుకూలమైన వారికే ప్రాధాన్యమిచ్చారన్నారు. నేతన్నల నైపుణ్యం పెంచేలా ఏనాడూ శిక్షణా శిబిరాలను, చేనేత అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లను సైతం నిర్వహించలేదన్నారు. రాష్ట్రంలో 2.50 లక్షల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. చేనేతలకు బడ్జెట్ లో కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ-కామర్స్ మాద్యమంలో అమ్మకాలు జరపడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నూతన డిజైన్ల కోసం స్థానిక చేనేత కార్మికుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. సంచార వాహనాల ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత మరియు జౌళీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిరంతరం పని కల్పించి మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు.

# రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా పశుసంవర్ధక శాఖదే

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

గడ్డి కోసేలా కటింగ్ మిషన్స్ అందుబాటులోకి తెస్తాం. డెయిరీని ఎలా ముందుకు తీసుకుపోవాలి, ఖర్చు ఎలా తగ్గించాలి పశువుల ఎలా చూసుకోవాలనే అంశంపై అధ్యయనంతో అవగాహన కల్పిస్తాం.

**నేను నిత్య విద్యార్థిని..** నేనెప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చుకున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్‌ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపుదిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం.

**ఐదేళ్ల విధ్వంసాన్ని అధిగమిస్తున్నాం..** గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగింది మామూలు విధ్వంసం కాదు. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై వేసి వెళ్లారు. బ్రాండ్ ఏపీ మైనస్‌కు పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ పేరు చెబితేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోయారు. అమ్మో ఏపీకి రామంటూ పరుగులు తీశారు. నా విశ్వసనీయతతో అందర్నీ రాష్ట్రానికి తిరిగి తీసుకొస్తున్నాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక వ్యత్యాసాలు తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వివిధ వృత్తిదారులతో సీఎం ముఖాముఖి**

**-గొర్రెల ఫామ్ నడుపుతున్న నరేంద్ర యాదవ్ మాట్లాడుతూ**

గొర్రెల పెంపకంపై తెలుసుకునేందుకు ప్రతి రోజూ యువకులు మా ఫామ్ కు వస్తుంటారు. మేము గొర్రెల పెంపకంపై ప్రభుత్వ ఆస్పత్రుల నుంచే సలహాలు తీసుకుంటున్నాము. జమ్మలమడుగు నియోజకవర్గంలో మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని 13 మంది గొర్రెల ఫామ్‌లు పెట్టుకున్నారు. మాకు 24 గంటలూ సింగిల్ ఫేజ్ విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి.

**-కోవా తయారీదారు జుబేదా మాట్లాడుతూ**

మేము పాల కోవా తయారుచేస్తాం. 2014లో మీరు సీఎం అయ్యాక డ్వాక్రా బజార్లలో విక్రయించేవాళ్లం. 2017లో పశువుల పెంపకం చేపట్టాము. 200 గేదెలు ఉండేవి. గత ప్రభుత్వంలో ఇబ్బందులు వచ్చాయి. కేసులు పెట్టి వేధించారు. అయినా ధైర్యంగా నిలబడ్డాను.

**-డెయిరీ నడుపుతున్న శ్రీపద్మ మాట్లాడుతూ**

పశువుల మేత కోసం గడ్డి పెంచుకోవాలంటే నీరు పెట్టడానికి మనిషిని పెట్టుకోవాలి. ఇందుకోసం పశుసంవర్ధక సంస్థ ద్వారా సాయం చేయండి. నా దగ్గర 50 పశువులు ఉన్నాయి. నెలకు రూ.15 వేలు కరెంటు బిల్లు వస్తోంది. 10 కేవీ కరెంటు వాడుతున్నాను. దీనికి సరిపడా సోలార్ ప్యానల్స్‌ను ప్రభుత్వం అందిస్తే ఖర్చు తగ్గుతుంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188